నేటి దినపత్రిక
# సూర్య

శుక్రవారం
22 డిసెంబరు
2023
పేజీలు 8

అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్


## ఏపిలో దొంగ ఓట్లపై
# చర్యలు తీసుకోండి

**పార్లమెంట్‌లో గళమెత్తిన తెదేపా ఎంపి గల్లా జయదేవ్**

నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో



ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్నికల కమిషనర్ల నియామకం, పదవీకాలం, జీతం, ఇతర సేవా షరతులు వంటి వివిధ అంశాలతో సర్వీస్ నిబంధనలను లోక్‌సభ ఆమోదించింది. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం, విధి విధానాల బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న గల్లా జయదేవ్ ఈ బిల్లులను ఆమోదించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నాయకులూ గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ గురువారం మద్దతు తెలిపారు. ఆర్టికల్ 324 ప్రకారం, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను తొలగించడానికి, సుప్రీంకోర్టు సూచించిన అదే విధానాన్ని అనుసరించాలని కోరారు. ఈ విషయాన్ని పార్లమెంటు దృష్టికి తెస్తున్నానని చెప్పారు. ఎన్నికల కమిషనర్‌గా సుప్రీం కోర్టు న్యాయమూర్తిని నియమించడాన్ని కూడా మనం పరిగణించ గలిగితే ఎన్నికల సంఘం గౌరవం పెరుగుతుందన్నారు. ఆ దిశగా న్యాయశాఖ మంత్రి

2లో...



4లో..

## గుణదల మందిరంలో తెదేపా అధినేత చంద్రబాబు దంపతుల ప్రార్థనలు

## రాష్ట్రంలో సంక్షేమం దిశగా సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలన



4లో..































# ప్రేమతోనే సమస్యలకు పరిష్కారం

**స్టూడెంట్ కౌన్సిలర్, మోటివేషనల్ స్పీకర్ ఆర్.శ్రీనివాసరావు**

**విజ్ఞాన్స్ వర్సీటీలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు**

చేబ్రోలు, మేజర్‌న్యూస్: సమాజంలోని చాలా సమస్యలను డబ్బు పరిష్కరించలేదని... ప్రేమతో అన్ని సమస్యలను తీర్చవచ్చునని స్టూడెంట్ కౌన్సిలర్, మోటివేషనల్ స్పీకర్ ఆర్.శ్రీనివాసరావ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని విద్యార్థుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్టూడెంట్ కౌన్సిలర్, మోటివేషనల్ స్పీకర్ ఆర్.శ్రీనివాసరావ్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఇంకా నేను ఎక్కువ రోజులు బతకాలని ఆశపడతాడే గాని.. ఏదో ఒకరోజు మరణించాల్సిందే కదా అనే విషయాన్ని మాత్రం అంగీకరించడని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు వర్తమాన సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, శాంతి, సహనం అనే ఆయుధాలను ఏసుక్రీస్తు ప్రపంచానికి అందించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ కేక్ కట్ చేశారు. స్వీట్లు పంచుకున్నారు. విద్యార్థులు ఆలపించిన క్రిస్మస్ గీతాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు కట్టిపడేశాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సంక్షేమం దిశగా సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలన

**ప్రభుత్వాసుపత్రిలో రక్తదానం, అంబులెన్స్‌ల ప్రారంభోత్సవంలో మంత్రి విడదల రజని**

**ఘనంగా సీఎం జగన్ జన్మదినోత్సవ కేక్ కట్ చేసి వేడుకలు**

నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో

రాష్ట్రంలో సంక్షేమం దిశగా పాలన చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పేదలంతా వారి ఇంటి పండుగలా భావిస్తున్నారని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్యాశాఖ మంత్రి విడదల రజని తెలిపారు. సీఎం జగన్ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, సీఎస్‌ఆర్ నిధుల ద్వారా హెచ్‌పీసీఎల్ అందించిన అంబులెన్స్‌ల ప్రారంభోత్సవంలో మంత్రి రజని, తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌తో కలసి పాల్గొన్నారు. సర్వమత ప్రార్థనలు చేసి ముఖ్యమంత్రి జన్మదినోత్సవం సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. అంబులెన్స్‌లను ప్రారంభించిన అనంతరం మంత్రి విడదల రజని రక్తదాన శిబిరం ప్రారంభించి రక్తదానం చేస్తున్న యువతను, నర్సింగ్ విద్యార్థులను పలకరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి విడదల రజని మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, ఇంటి పట్టాల పంపిణీ, అమ్మ ఒడి ఇలా ప్రతి నెలా జగనన్న ప్రభుత్వంలో ప్రతి పేద ఇంటికి ఏదో ఒక మేలు జరుగుతూనే ఉందని తెలిపారు. ఇలాంటి వేడుకలన్నీ కలిపి



జరుపుకుంటున్న పండుగే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు అని కొనియాడారు. ప్రజలకు సంపూర్ణ వైద్య సేవలందించేందుకుగాను గ్రామగ్రామాన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం, జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రామ్ లు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలో విలేజ్ క్లినిక్ నుంచి బోధనాసుపత్రుల వరకు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.17,000 కోట్లు ఖర్చు చేయటం జరిగిందని వెల్లడించారు. ఇప్పటికే నాడు-నేడు కింద రూ.500 కోట్లతో ఆస్పత్రి రూపురేఖలు మార్చేస్తున్నామని, ఇంకా అనేక ఆధునిక వైద్యసేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని వెల్లడించారు. ఎప్పటి నుంచో మూలనపడిన మాతా శిశు సంరక్షణ వార్డుకు రూ.86 కోట్లతో, జింఖానా సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పేందుకు గర్వంగా ఉందన్నారు. త్వరలో ఈ బ్లాక్ ను ప్రారంభించుకుంటామని వెల్లడించారు. గుంటూరు జీజీహెచ్‌లో సీఐఏ వారిని రిక్వెస్ట్ చేసి వారితో ఒప్పందం కుదుర్చుకుని బిల్డింగ్ బ్లాక్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దీని కోసం సీఎస్ఆర్ నిధులు రూ. 65 లక్షలతో పనులు అతి త్వరగా పూర్తి చేయనున్నామని చెప్పారు. హెచ్పీసీఎల్ సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా వైజాగ్ కు అంబులెన్స్ లు మంజూరు చేశారని, అయితే గుంటూరు జిల్లా వాసిగా ఈ జిల్లాకు మేలు చేయాలనే సంకల్పంతో వారిని ఒప్పించి గుంటూరు నగరానికి రెండు అంబులెన్స్‌లు మంజూరు చేయించామని తెలిపారు. ఒక్కొక్కటి రూ.30 లక్షలు విలువ చేసే ఈ అంబులెన్స్‌లు గుంటూరు పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల్లో ప్రజలకు వైద్య సేవలందిస్తాయని వెల్లడించారు. కార్యక్రమంలో డైరక్టర్ ఆఫ్ హెల్త్ పద్మ, జీజీహెచ్ సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ బాబు, ఆరోగ్యశ్రీ మెడ్కో డాక్టర్ కిరణ్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, వైసీపీ నేతలు కల్లం హరినాధ్‌రెడ్డి, ధీరజ్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశాసజిని, వైద్యులు, నర్సింగ్ విధ్యార్థులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఏపిలో దొంగ ఓట్లపై చర్యలు తీసుకోండి

**మొదటి పేజీ తరువాయి** దీనిని పరిశీలించాలని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలు, దొంగ ఓట్ల వ్యవహారంపై పార్లమెంటులో ఎంపీ జయదేవ్ ప్రస్తావించారు. రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు ఎక్కడా అమలు కావడం లేదని పార్లమెంట్ దృష్టికి తీసుకొచ్చా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడం ఎన్నికల సంఘం ప్రధాన కర్తవ్యమని, కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఆ విధమైన పరిస్థితి కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందన్నారు. ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించే విషయంలో ఈసి ఇచ్చిన ఆదేశాలను డిఆర్‌ఓలు, స్థానిక సిబ్బంది ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ఒత్తిడులకు తలొగ్గి వారికి అనుకూలంగా జాబితాలో మార్పులు చేస్తున్నారని, ఇదే విషయంపై తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నేతృత్వంలో ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు. ఓటర్ల జాబితా నుంచి టిడిపి సానుభూతి పరులు, కార్యకర్తల ఓట్లు తొలగిస్తున్నారని ఈసికి ఫిర్యాదులు స్పష్టమైన ఆధారాలతో వివరించామని చెప్పారు. ఏపిలో జరుగుతున్న ఎన్నికల అక్రమాలను నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. వెంటనే స్థానికులతో సంబంధం లేని అధికారుల పర్యవేక్షణలో ఓటర్ల జాబితా రూపొందించేందుకు దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఏపిలో స్థానికేతర అధికారుల పర్యవేక్షణలో ఓటర్ల జాబితా రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి. ఓటర్ల జాబితాలో లోపాలు ఉన్నాయంటే... కింది స్థాయి అధికారులపైకి నెపం నెట్టేసి ఉన్నతాధికారులు చేతులు దులుపుకుంటున్నారని, కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలను ఏమాత్రం ఖాతరు చేయడం లేదన్నారు. సుమారు 10 లక్షల ఫిర్యాదులు చేసినా వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవని, తుది ముసాయిదా జాబితా విడుదల చేసిన సందర్భంలో 13 లక్షలకు పైగా దొంగ ఓట్లు ఉన్నాయని గుర్తించినట్లు ఎన్నికల సంఘం అధికారులు చెప్పారని తెలిపారు. దొంగ ఓట్లు ఉన్నాయని అధికారికంగా ప్రకటించిన తర్వాత కూడా అందుకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపొందించే చర్యలు చేపట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పార్లమెంటు సభల్లో కేంద్ర న్యాయశాఖ మంత్రిని గల్లా జయదేవ్ కోరారు.

# విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం: ఎమ్మెల్యే కిలారి

పెదకాకాని, మేజర్‌న్యూస్: జగనన్న చొరవతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చా యని రాష్ట్రం నుండి పేదరికాన్ని ప్రాలదూలాలని ప్రతి ఒక్కళ్ళు తమ కాళ్ళపై నిలబడాలని పేదరిక నిర్మూలనకు విద్య ఒక్కటే సరైన మార్గమని నమ్మి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలతోనే విద్య వైద్య ఆరోగ్య రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని రాష్ట్ర అధికార ప్రతినిధి పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య అన్నారు. జగనన్న జన్మదిన కానుకగా గురువారం మండల పరిధిలోని పెదకాకాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బై జ్యూస్ టాబ్లను ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించడం ద్వారా పేదరిక నిర్మూలన జరుగుతుందని జీవన ప్రమాణాలు మెరుగు పడతాయని అన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన ప్పటి నుండి నాడు నేడు పేరుతో విద్యారంగంలో వేల కోట్లు వెచ్చించి పాఠశాలల రూపురేఖలను మార్చి ఇంగ్లీష్



మీడియం ప్రవేశపెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీని 25 లక్షలకు పరిమితిని పెంచి ప్రతి పేదవాడికి ఆరోగ్య భరోసా కల్పించిన ఘనత దక్కుతుం దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తుళ్ళిమిల్లి శ్రీనివాసరావు జడ్పిటిసి గోళ్ళ జ్యోతి సర్పంచ్ గోళ్ళ స్వరూప రాణి ఎంపీటీసీలు గుల్జార్ మండల విద్యాశాఖ అధికారి బలిరాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## 750 గ్రాములు గంజాయి స్వాధీనం



తెనాలి క్రైమ్, మేజర్ న్యూస్: కొలకలూరు శివారు ఖాజీపేట వద్ద నంది వెలుగు గ్రామానికి చెందిన తన్నీరు అనిల్ కుమార్(32) వద్ద నుండి 750 గ్రాములు గంజాయిని గురువారం తాలూకా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరెడ్డి మీడియా మాట్లాడుతూ అనిల్ కుమార్ విశాఖపట్నంలో కేజీ రూ.3 వేలుకి కొనుగోలు చేసి ఇక్కడ రూ.8 వేలకు చిన్న ప్యాకెట్లలో పెట్టి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు మానుకోవాలి: జయప్రకాష్ నారాయణ

గుంటూరు, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్‌గాంధీ పార్లమెంట్లో రాజ్యాంగ విలువలను భ్రష్టు పరిచి రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కఢ్‌ని అమర్యాదగా ప్రవర్తించడమే కాకుండా అవహేళన చేసినందుకు బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో హిమని సెంటర్ లోని గాంధీ విగ్రహం దగ్గర నిరసన చేపట్టారు. వనమా నరేంద్రకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు పార్లమెంట్లో రాహుల్ గాంధీ, కళ్యాణ్ బెనర్జీ ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కఢ్‌పై అవహేళనగా అసభ్యంగా అమర్యాదగా ప్రవర్తించడం నీతిమాలిన చర్య అన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలవి చిల్లర రాజకీయాలని, నేతలు, పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సహజం కాని రాజ్యసభ చైర్మన్ ఉప రాష్ట్రపతి, స్పీకర్ స్థానాలు పార్టీలకు, రాజకీయాలకు అతీతమైనవని చెప్పారు. కాంగ్రెస్‌కు భవిష్యత్ నాయకుడని చెపుకుంటున్న రాహుల్ గాంధీ ఎగతాళి దృశ్యాలను చిత్రీకరిస్తూ వెకిలి నవ్వుతో వారిని ప్రోత్సహించడం పార్లమెంట్ సాంప్రదాయాలను మంటగలపడమే




అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సంయోజక్ భీమినేని చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, ఉపాధ్యక్షులు పద్మనాభం, బండ్లమూడి సుగుణ, ఆవుల రాము, కార్యదర్శులు కారంశెట్టి చంద్రశేఖర్ గుప్తా, ఏలూరు లక్ష్మి, కత్తి మేరి సరోజిని, కోశాధికారి రావూరి నారాయణరావు, మోర్చా అధ్యక్షులు దారా అంబేద్కర్, నడ్డి నాగమల్లేశ్వరి, అసెంబ్లీ కన్వీనర్ వరికూటి వీర సుధాకర్, కన్నా రవి దేవరాజు, కంతేటి బ్రహ్మయ్య, కోకన్వీనర్ షేక్ రఫీ, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల నాగేంద్ర యాదవ్, రాష్ట్ర మీడియా సెల్ కో-కన్వీనర్ వెలగలేటి గంగాధర్, రాష్ట్ర సాంస్కృతిక శాఖ కోకన్వీనర్ రాజేష్ నాయుడు, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కిసాన్ మోర్చా మార్కెట్ యార్డ్ సెల్ కన్వీనర్ రాయ నాగేశ్వరరావు, నాయకులు తోట శ్రీనివాసరావు, తాడువాయి రామకృష్ణ, రమణ, సురేష్ జైన్, కామేపల్లి వెంకటేశ్వర్లు, కారంశెట్టి రమేష్, వీరేంద్ర కుమార్, కోలా రేణుకాదేవి చాముండేశ్వరి, అనుమోలు ఏడుకొండల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి

## నారా లోకేష్ సహకారంతో పాస్టర్లకు దుస్తులు పంపిణీ

మంగళగిరి, మేజర్‌న్యూస్: క్రిస్మస్ పండగ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ సహకారంతో పాస్టర్లకు దుస్తులను టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్‌లో గురువారం టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు నూతన వస్త్రాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముం దుగా టీడీపీ విజయాన్ని కాంక్షిస్తూ పాస్టర్లు ప్రార్థనలు చేశారు. ప్రతి సంవత్సరం వస్త్రాలు పంపిణీ చేస్తున్న నారా లోకేష్‌కు పాస్టర్లు కృతజ్ఞతలు తెలిపారు. అనం తరం నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు యర్రగుంట్ల భాగ్యారావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వామిదాసు మాట్లాడుతూ నారా లోకేష్ ప్రతి సంవత్సరం నియోజకవర్గంలో ఉన్న పాస్టర్ల దంపతులందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. క్రీస్తు ప్రేమను కలిగి పొరుగు వానిని ప్రేమి స్తూ, యేసు ప్రేమను పంచుతూ ఆ ప్రేమతో ఆపదలో





ఉన్నవారికి సహాయం చేయడమే నిజమైన క్రిస్మస్ పండగ అన్నారు. జగన్ గెలిచిన తర్వాత ఇంత వరకు క్రైస్తవులను, పాస్టర్లను కలవలేదని విమర్శించారు. క్రైస్తవులకు చెందిన 9 రకాల సంక్షేమ పథకాలు రద్దు చేశారన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఆపేశారని మండిపడ్డారు. జ ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పోలుమట్ల ప్రేమ్‌కుమార్, నంద్యాల పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు దువ్వూరి భాస్కరరావు, మంగళగిరి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు యర్రగుంట్ల భాగ్యారావు, అక్కల చెన్నయ్య, వడ్డేశ్వరం రాజారావు, పెనుగొండ వెంకటేశ్వరరావు, మల్లవరపు కోటేశ్వరరావు, కొట్టే కిరణ్ శ్రీను, చిలుకూరి చెన్నారావు, మల్లవరపు వెంకట్రావు, మండేపూడి వీరయ్య, నక్కా సువర్ణరాజు, నెమలికంటి అనూష, తెనాలి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నారా బ్రహ్మణి జన్మదిన వేడుకలు

మంగళగిరి, మేజర్‌న్యూస్: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలను మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాల యం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడు తూ యువ మహిళా వ్యాపారవేత్తలకు బ్రాహ్మణి రోల్ మోడల్‌గా నిలుస్తున్నారని కొనియాడారు. ఆమె వ్యాపారంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, ఊట్ల దుర్గా మల్లేశ్వరి, బొర్రా కృష్ణ వందన, అన్నెం కుసుమ, దామర్ల పద్మజ,ఎలమంచిలి పద్మజ, మండల తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట సిఐ బదిలీ

గుంటూరు క్రైం, మేజర్‌న్యూస్: గుంటూరు నగరం లాలాపేట సిఐగా విధులు నిర్వహిస్తున్న మాతంగి శ్రీనివాసరావు బదిలీ అయ్యారు. గుంటూరు జిల్లా హెడ్ క్వార్టర్స్ లో రిపోర్ట్ చేయాల్సిందిగా గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. లాలాపేట స్టేషన్ లో మారకద్రవ్యాల కేసు దర్యాప్తుకు సంబంధించి పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇటీవల సెబ్ అధికారులు లిక్విడ్ రూపంలో ఉన్న మత్తు పదార్థాలను లోకేష్ అనే యువకుని వద్ద స్వాధీనం చేసుకున్నారు. గోపి అనే మరొక యువకుడు పరారైనాడు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు నిందితుని సెల్ ఫోన్ కాల్ లిస్ట్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఫోన్ లిస్టులో ఉన్న అందర్నీ పోలీసులు స్టేషన్ కి పిలిచి పెద్ద మొత్తంలో డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ విషయం పత్రికల ద్వారా బయటకు పొక్కడం తో అధికారులు విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ఎస్ఐ అమర్ వర్ధన్, కానిస్టేబుల్ రమేష్ లను విఆర్ కు బదిలీ చేశారు. సీఐ శ్రీనివాసరావు పాత్రపై కూడా విచారణ చేపట్టారు. కేసులో ఒక రాజకీయ నాయకుడు కుమారుడు పాత్ర ఉన్నా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారనే వాదన బయటికి వచ్చినట్లు సమాచారం. ఈనే పద్యంలో సిఐ శ్రీనివాసరావు పై కూడా అధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ సంఘటన పోలీసులను ఉలిక్కిపడేలా చేసింది. ఈ కేసులో ఇంకా ఎవరి ప్రమేయమైన ఉందా...! అనే కోణంలో ఉన్నతాధికారులు లోతైన విచారణ చేస్తున్నట్లు వినికిడి. ఎట్టికేలకు లాలాపేట డ్రగ్స్ కేసు పోలీసులకు ముచ్చెమటలు పట్టించింది అనుటలో సందేహమే లేదు.

## 'యువగళం నవశకం'తో సీఎంకు వెన్నులో వణుకు

### గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌ఛార్జి మహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్: నిన్న విజయనగరం జిల్లాలో జరిగిన విజయోత్సవ సభ ఐదు కోట్ల ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశలకు ఒక నవశకంగా ఊపిరిపోసింది, రాష్ట్ర నలుమూల నుండి పెద్ద ఎత్తున ప్రజలు విజయనగరం సభకు జనసంద్రంలా పోటెత్తారని మహమ్మద్ నసీర్ తెలిపారు. తెలుగుదేశం వీర సైనికులు, జనసేన జనసైనికులు కదిలి వచ్చారని అందరి అభిమాన నాయకులు నారా చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, నందమూరి బాలకృష్ణ, పాల్గొని యువగళం రథసారథి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రని ప్రశంసలతో కొనియాడారు. దాదాపు 226 రోజులు, 97 నియోజకవర్గాలు దాదాపు 2100 గ్రామాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులు కనుక్కొని వారికి భరోసా కల్పించే కార్యక్రమం చేశారని ఆయన అన్నారు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఈ రోజు రాష్ట్ర భవిష్యత్తు కోసం తను నిస్వార్థంగా ముందుకొచ్చి టిడిపితో పొత్తు ఎందుకు పెట్టుకున్నారో వివరించిన తీరు అద్భుతం అన్నారు, సభకు వచ్చిన జన సంద్రాన్ని చూసి వైసీపీ మంత్రులకు, జగన్ మోహన్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతుందని అన్నారు, మంత్రి రోజా పవిత్రమైన గుడిలో లోకేష్ మీద వ్యంగంగా మాట్లాడడం సరికాదని రోజాకి రోజులు దగ్గరపడ్డాయిని, ఆమె మంత్రిగా ప్రజలకు ఏం సేవ చేసిందో ఒక్కసారి చెప్పాలని అన్నారు, అలాగే వెల్లంపల్లి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు, ఈరోజు లోకేష్, పవన్ కళ్యాణ్ ప్రజల్లో ఏ విధమైనటువంటి స్పందన వస్తోంది ప్రజలందరూ ఆలోచించాలని, పరదాలు కట్టుకుని తిరిగేటటువంటి దౌర్భాగ్యం స్థితికి ఈరోజు జగన్మోహన్ రెడ్డి దిగజారిపోయారని తెలిపారు, తెలుగుదేశం పార్టీ జనసేన సైనికులు గాని మన అందరి నాయకుల సమక్షంలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన అధికారంలోకి వస్తుందని గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ మహమ్మద్ నసీర్ తెలియజేశారు.

## సిటీ కేబుల్ ఎండి రావూరి జన్మదిన వేడుకలు



మంగళగిరి, మేజర్‌న్యూస్: మంగళగిరి సిటీ కేబుల్ ప్రధాన కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్, జర్నలిస్ట్ రావూరి రమేష్ బాబు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాచర్ల శ్రీనివాసరావు, న్యూస్ ఎడిటర్ కొలికపూడి రూఫస్, న్యూస్ రీడర్ గోలి శివపద్మ, జర్నలిస్టులు, కెమెరామెన్స్, టెక్నీషియన్స్, సిబ్బంది ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



పెదకాకాని, మేజర్‌న్యూస్: సెయింట్ జోసఫ్స్ హైస్కూల్, పెదకాకాని నందు సెమీక్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రెవరెండ్ ఫాదర్. లయోలా కాలేజ్ ప్రిన్సిపాల్ మెల్క్లిస్ట్ ముఖ్య అతిథిగా విచ్చేసి, నిజమైన క్రిస్మస్ అంతరార్థంను చక్కగా వివరించారు. క్రిస్మస్ అంటే విధేయత, సహకారం, వినయము, ప్రేమ, ఆదరణ అనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్. రెవరెండ్. సిస్టర్ రెజినా మేరీ, ప్రిన్సిపల్ రెవరెండ్. సిస్టర్. సంధ్యారాలు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. నిద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో అందరినీ అలరించారు. బాలమేసు పుట్టుకను అన్భతమైన నాటిక రూపంలో ప్రదర్శించారు. చిన్నారులు తమ ఆకర్షణి యమైన దుస్తంలో, అభినయంలో, హావభావాలలో వేదికను. "ఆకర్షణీయంగా చేశారు. ప్రిన్సిపల్. సంధ్యారాణి క్రిస్మస్ అనగా తీసుకోవడం కాదు ఇవ్వటం, దానాలోనే ఆనందం ఉంటుంది అని తెలిపారు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## తెదేపాలో చేరిన వైకాపా నేతలు, కార్యకర్తలు

పొన్నూరు, మేజర్‌న్యూస్: పొన్నూరు పట్టణం 16వ వార్డుకు చెందిన వైఎస్ఆర్ పార్టీకి చెందిన చిల్కా విజయ్ అతని మిత్ర బృందం గురువారం ఉదయం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సమక్షంలో పార్టీలో చేరటం జరిగింది. చింతలపూడి గ్రామంలో ఆయన స్వగృహం వద్ద చిల్కా విజయ్, ప్రేమ్ కుమార్, సుభాని, బాబుల్లి, గాంధీ, బాబు, వంశీ, మనోహర్, వాసు, కిరణ్, సునీల్, డి. వాసు, కోటిరెడ్డి, అఖిల్, అన్నారావు, జోసెఫ్, ప్రదీప్, ప్రణీత్, నాని లు పార్టీ లో చేరినారు. సందర్భంగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ వైకాపా పార్టీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక పనులకు విరక్తి చెందిన ఆ పార్టీ నాయకులు తమ పార్టీలోకి చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ అధికారులు చేపట్టబోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, నిడుబ్రోలు పార్టీ అధ్యక్షులు జాగర్లమూడి సుదీర్, సందీప్, రాఘవ, మాజీ కౌన్సిలర్లు తానికొండ లక్ష్మీనారాయణ చౌదరి, పిన్నమనేని కోటేశ్వరరావు మరియు నాయకులు పాములపాటి సాయి కృష్ణ, పొన్నగంటి వాసు, గర్నెపూడి అనిల్, ఆరే రంగనాథ్, ఆరే వరప్రసాద్, చెన్నుపాటి భాస్కర్, వినోద్, ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న పారేపల్లి మహేష్

### పేద కుటుంబానికి అండగా ఉండి ఇల్లు కట్టిస్తామని హామీ

మంగళగిరి, మేజర్ న్యూస్: అంగవైకల్యం ఉన్న ఇద్దరూ పిల్లలు, కుటుంబ పెద్ద దిక్కు లేక వితంతువు లైన మరో ఇద్దరూ ఏ ఆర్థిక అసరా లేక జీవనం సాగిస్తూ దీనస్దితిలో ఉన్నారు. ఆ నలుగురి కుటుంబానికి అండ గా నిలిచారు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్. దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామానికి చెందిన ఆ కుటుంబానికి గత ఐదు నెలలుగా నెలవారిగా నిత్యావసర సరుకులు అందచేయటంతో పాటు గూడు ఏర్పాటు చేసేందుకు సిద్దమైయ్యాడు. సరుకులు అందజేయడానికి వచ్చిన తరుణంలో వాళ్లు నివసిస్తున్న షెడ్డు అత్యంత దారుణంగా ఉండడం పాత గుడ్డలతో చుట్టుకుని జీవిస్తున్న వారి పరిస్దితి చూసి చలించిపోయారు మహేష్. ఒకుల షెడ్డ్ ఇంటిని నిర్మించి ఇస్తానని వారి కుటుంబానికి గురువారం హామీ ఇచ్చారు. ప్రభుత్వం ధీన స్దితిలో ఉన్న కుటుంబాని అదుకోవాలని పారేపల్లి మహేష్ డిమాండ్ చేశారు. సొంత నిధులతో ఇళ్లు కట్టించేందుకు సిద్దమైన మహేష్ కు బీసీ సంక్షేమ సంఘం సభ్యులు కూడా తమ వంతు సహకారం అందించేందుకు ముం దుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ కాగితాల స్వాతి నియోజకవర్గ అధ్యక్షులు వుడతా శ్రీనివాసరావు జాయింట్ సెక్రెటరీ తిరువీధుల కిరణ్ యువజన అధ్యక్షులు అలా శివాజీ మహిళా అధ్యక్షు రాలు మాదు నాగ దుర్గ పట్టణ అధ్యక్షులు మండ్రు సత్యనారాయణ గొడ్డెలగల జయలక్ష్మి గుంటూరు టౌన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కర్ మాదు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## గుణదలలో చంద్రబాబు దంపతుల ప్రార్థనలు

నేటి దినపత్రిక సూర్య, విజయవాడ బ్యూరో

విజయవాడ గుణదలలో ఉన్న మేరీమాతను గురువారం టీడీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన భార్య భువనేశ్వరి దర్శించుకున్నారు. అలాగే సెమీ క్రిస్మస్ వేడుకల్లో చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలను నిర్వహిం చారు. చంద్రబాబు దంపతులతో పాటు వర్ల రామయ్య, దేవినేని ఉమా మహేశ్వరరావు, జవహర్, అశోక్‌బాబు, నాగుల్ మీరా, కొల్లు రవీంద్ర తదితరులు కూడా ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు విశాఖ నుంచి ఆయన విజయవాడకు చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయం వద్ద చంద్రబాబుకు టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి మేరీమాత ఆలయానికి వెళ్లారు.



## వివా-వివిఐటిలో ప్రారంభమైన జాతీయస్థాయి యువజనోత్సవం

పెదకాకాని, మేజర్‌న్యూస్: వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో జాతీయ స్థాయి యువజనోత్సవం వివా - వివిఐటి 2023-24 వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిఐటి కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ జాతీయపతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభిం చారు. ఈకార్యక్రమానికి నేపథ్యంగా ఎంచుకున్న యూనిటి ఇన్ డైవర్సిటి (భిన్నత్వంలో ఏకత్వం) ప్రతిభంబించేలా కళాశాల ప్రాంగణం మొత్తం త్రివర్ణ పతాకాలు, చార్మినార్, తాజ్‌మహల్, దేవాలయాల ఆకృతులతో తీర్చిదిద్దారు. విభిన్న సంస్కృతులు, సాంప్రధాయాల వస్త్రధారణతో కూడిన ప్రతిరూపాలను యువజనోత్సవ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. సాంస్కృతిక, సాంకేతిక, క్రీడా మూడు విభాగాల నుండి 90 అంశాలలో పోటీలు నిర్వహించగా వివిధ కళాశాలకు చెందిన 4500 మంది విద్యార్థులు ఈపోటీలలో పాల్గొన్నారు. తొలిరోజు ముగింపు కార్యక్రమంలో కె.హెచ్.ఐ.టి. చైర్మన్ కె.మోహన్‌రెడ్డి విట్, ఆంధ్రప్రదేశ్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటారెడ్డి, వివిఐటి కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి పాల్గొన్నారు. తొలిరోజు పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందచేసారు. ఈకార్యక్రమంలో డీన్ ఆఫ్ అకడమిక్ డాక్టర్ కె. గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎన్.కుమారస్వామి, ఆధ్యాపకులు పాల్గొన్నారు.



## కూటముల్లేని పార్టీ వైకాపా: దొంతిరెడ్డి

### ఎంటిఎంసి వైకాపా కార్యాలయంలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

మంగళగిరి, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51వ పుట్టినరోజు సందర్భంగా మంగళగిరి- తాడేపల్లి కార్పొరేషన్ నగర కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగర అధ్యక్షుడు దొంతి రెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గంజి చిరంజీవి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అన్ని పండగల కన్నా జగనన్న పుట్టినరోజును ఘనంగా ప్రజలందరూ జరుపుకుంటున్నారని, ప్రజలను ఓటు బ్యాంకుగా కాకుండా ఆర్థికంగా ఎదగాలని ఒకే ఒక లక్ష్యంతో జగనన్న నవరత్న పథకాలను ప్రవేశపెట్టారని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోనే కాకుండా మంగళగిరిలో కూడా పార్టీలో ఎటువంటి కూటములు లేవని అందరూ ఒక తాటిమీద పార్టీ కోసం పని చేస్తున్నారని అన్నారు.

# నంది నాటకోత్సవ పనులు చకచకా

### 23 నుంచి నాటకోత్సవాలు - పర్యవేక్షిస్తున్న పోసాని

### స్టేజ్ సౌండ్ , లైటింగ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు - కళాకారులకు ఏసి హెూటల్‌లో బస

నేటి దినపత్రిక సూర్య, గుంటూరు బ్యూరో

మరో మూడు రోజుల్లో గుంటూరులో నంది నాటకాల పండగ మొదలు కానుంది. అందుకోసం రాష్ట్ర చలనచిత్ర టి.వి. నాటకరంగ అభివృద్ధి సంస్థ జిల్లా యంత్రాంగంతో కలిసి అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. రెండు రోజులుగా సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి గుంటూరులో బస చేసి అన్ని పనులు పర్యవేక్షిస్తూ ప్రప్రతినిధులను కలుస్తూ 'నంది' ప్రారంభ సభకు వారిని ఆహ్వానిస్తున్నారు. ఇందుకోసం కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి ఒక కమిటీని ఏర్పాటు చేశారు. నగరంలో ఉత్సవ వాతావరణం కలిగే విధంగా పలు ప్రధాన కూడళ్లలో ఇప్పటికే 'నంది' నమూనాలతో ప్రచారం మొదలయింది. శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సురభి శంకర్ పర్యవేక్షణలో స్టేజిపై సౌండ్ లైటింగ్ ఫిటింగ్స్ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

అలాగే గుంటూరు నగరంలోకి ప్రవేశించే రోడ్లలో ఉన్న 'ఆర్చి'లకు తెలుగు నాటకరంగ ప్రముఖుల పేరుతో స్వాగత ద్వారాలను ఏర్పాటు చేస్తున్నారు. డిసెంబర్ 23 శనివారం నుంచి నుంచి 29 శుక్రవారం వరకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరగనున్న ఈ నాటకోత్సవాలలో రాష్ట్రం నలుమూలల నుంచి మొత్తం 38 నాటక సమాజాలు నుంచి సుమారు మూడు వేల మంది నటీనటులు సాంకేతిక రంగ నిపుణుల బృందాలు ఇక్కడ



ప్రదర్శనలు ఇవ్వనున్నాయి.

గతానికి భిన్నంగా నటీనటులకు అనువైన వసతి కోసం సౌకర్యవంతమైన ఏ.సి. హెూటల్ లో బస ఏర్పాటు చేస్తున్నారు. వీరి ప్రదర్శన ఆడిటోరియం సమీపాన టి.టి.డి. కళ్యాణ మండపంలో 'మెస్' ఏర్పాటు చేస్తున్నారు. నటీనటుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ దృష్ట్యా వీరు బస చేస్తున్న హెూటల్ వద్ద అంబులెన్స్ సౌకర్యం, ఆడిటోరియం వద్ద 'మెడికల్ క్యాంప్' వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఏర్పాటు చేస్తు న్నారు. మున్సిపల్ కార్పొరేషన్ అవసరమైన శానిటేషన్, తాగునీటి వసతి కల్పిస్తున్నది.

**మీడియా పాయింట్**

ప్రతి రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే నాటక ప్రదర్శనల 'రౌండ్ అప్ క్యాప్సూల్ ' అదే రోజు సాయంత్రం మీడియాకు విడుదల చేసే విధంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా సంస్థ ఇప్పటికే సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కోసం మూడు వీడియో ఫిల్మ్ యూట్యూబ్‌లో విడుదల చేసింది. మైక్ ద్వారా నగరంలో ఆటోలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నటు లు, సమాజాల నిర్వాహకులు మీడియా తో మాట్లాడడానికి వీలుగా ఆడిటోరియం వద్ద మీడియా పాయింట్ ఏర్పాటు చేస్తున్నట్టు సంస్థ మేనేజింగ్ డైరక్టర్ టి. విజయ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు.

కొంత కాలంగా ఈ పోటీలలో కాలేజీ - యూనివర్సిటీ స్థాయి విద్యార్థులకు పోటీల విభాగం ఉంటున్నది. దాంతో యువతరంలో నాటకరంగ రంగం పట్ల ఆసక్తి కలిగించడానికి పెద్దఎత్తున కాలేజి, యూనివర్సిటీ విద్యార్థులను ఈ నాటకోత్సవా లలో భాగస్వామ్యులను చేయాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. అందుకోసం నాగార్జున యూనివర్సిటీ, మరికొన్ని ప్రయివేట్ యూనివర్సిటీల విద్యార్థుల క్రియాశీల పాత్ర కోసం చర్యలు చేపట్టింది. నాగార్జున యూనివ ర్సిటీ జర్నలిజం, థియేటర్ ఆర్ట్స్ శాఖల విదార్థులను నాటక సమాజాలు, ప్రేక్షకుల నుంచి 'ఫీడ్ బ్యాక్' సేకరించనున్నారు. జిల్లా యంత్రాంగం నుంచి ప్రభాకరరెడ్డి క్షేత్రస్థాయి సమన్వయం బాధ్యతలు చూస్తున్నారు. కలెక్టర్ కార్యాలయం నుంచి డి.ఆర్.ఓ. కె.చంద్రశేఖర రావు పర్యవేక్షిస్తున్నారు. కాగా సంస్థ నుంచి జనరల్ మేనేజర్ ఎం.శేషసాయి, మేనేజర్లు శ్రీని వాస్ నాయక్, సిహెచ్. శ్రీనివాసులు గుంటూరు లో బసచేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# అబ్బురపరచిన బాలలు.. అకట్టుకున్న ప్రదర్శనలు

### డాన్‌బాస్కోలో బాలోత్సవం వేడుకలు

మంగళగిరి, మేజర్‌న్యూస్: యర్రబాలెం డాన్‌బోస్కో హైస్కూల్‌లో వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ వేదికపై రెండు రోజుల పాటు జరుగనున్న బాలోత్సవం ప్రదర్శనలు గురువారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు నిర్మల కళాశాల ప్రిన్సిపాల్, బాలోత్సవం అధ్యక్షులు వివి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల్ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు ఇతర రంగాల్లోనూ రాణించి పరిపూర్ణమైనటువంటి విద్యార్థిగా ఎదగాలని అటువంటి వాటికి వారధిగా ఈ బాలోత్సవాలు నిలుస్తాయన్నారు. చిన్నారులు వివిధ అంశాలలో ప్రదర్శనలు అదరగొట్టారు. 40 రకాల ఈవెంట్లలో, సుమారు 70 పాఠశాలల నుంచి సుమారు 1500 మందికి పైగా విద్యార్థులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. మొదటిరోజు పోటీలలో భాగంగా జానపద నృత్యం, దేశభక్తి గీతాలు, అభ్యుదయ గీతాలు, లఘు నాటికలు, శాస్త్రీయ నృత్యం, ఏకపాత్రాభినయం, ఫ్యాన్సీ డ్రస్ వంటి సాంస్కృత



అంశాలలో పోటీలను నిర్వహించారు. అదేవిధంగా అకడమిక్ అంశాలలో భాగంగా చిత్రలేఖనం, వ్యాసరచన, సైన్స్ ఎగ్జిబిషన్, కథా రచన, కవితా రచన, మ్యాప్ వంటి పోటీలను నిర్వహించారు.

**మట్టే లేకున్నా వ్యవసాయం**

ఉండవల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు మట్టి లేని ప్రాంతంలో హైడ్రోపోనిక్స్ వ్యవసాయం ద్వారా పంటలు పండించే విధానాన్ని తెలియజేసే ప్రదర్శనలను ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన ప్రేక్షకులను ఎంతో ఆలోచింపజేసింది. వివిధ అంశాల ప్రదర్శనలో భాగంగా ఎర్రబాలెం డాన్ బాస్కో హై స్కూల్ కు చెందిన విద్యార్థిని పాత న్యూస్ పేపర్లతో మోడల్ డ్రెస్‌లను తయారుచేసి ధరించి ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగోత్సవం వ్యవస్థాపకులు వాసిరెడ్డి రమేష్ బాబు, కాకినాడ క్రియా నిర్వహకులు ఎస్ ఎస్ ఆర్ జగన్నాథ రావు, అమరావతి బాలోత్సవం వ్యవస్థాపకులు నిర్వాహకులు పిన్నమనేని మురళీకృష్ణ, బాలోత్సవం గౌరవ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సి కె కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ మంచా విజయ రామ్మోహన్రావు, గోపాలం సాంబశివరావు, ఆర్ ఆదినారాయణ, బాలోత్సవం కార్యదర్శి జె శేషయ్య, శ్రీలక్ష్మి, విజే. కళాశాలల డైరెక్టర్ పి.రాజశేఖర్, చాంబర్ ఆఫ్ కామర్స్ మంగళగిరి అధ్యక్షులు వీసం వెంకటేశ్వరరావు, ఎస్ ఎల్ ఎం చైతన్య హై స్కూల్ డైరెక్టర్ శిందే బాలకృష్ణ, కోశాధికారి గాదే సుబ్బారెడ్డి, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, న్యాయ నిర్ణేతలు పాల్గొన్నారు.



# ముక్కోటికి ముస్తాబైన మంగళాద్రి క్షేత్రం

### రేపు ఉత్తర ద్వార దర్శనం - బంగారు దక్షిణ వృత శంఖంలో తీర్థం పంపిణీ

మంగళగిరి, మేజర్‌న్యూస్: మంగళాద్రి శ్రీ లక్ష్మీనరసింహ క్షేత్రం ముక్కోటికి ముస్తాబైయింది. శనివారం తెల్లవారుజామున ఉత్తర ద్వార దర్శనంలో స్వామి వారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వైకుంఠ ఏకదశి నాడు శ్రీమన్నారా యణుడు శ్రీదేవి భూదేవి సమేతం గా వైకుంఠ ద్వారం వద్ద ముక్కోటి దేవతలకు దర్శనమిస్తారని



పురాణాలు తెలుపుతున్నాయి. శనివారం తెల్లవారుజామున 4 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బంగారు గరుడ వాహనంపై ఉత్తర ద్వార దర్శనం ఉంటుందని ఆలయ ఈవో అన్నపురెడ్డి రామకోటిరెడ్డి తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగుకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# దివిసీమలో ఘనంగా జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినవేడుకలు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను దివిసీమలో పెద్ద ఎత్తున నిర్వహించారు. శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు తన కార్యాలయంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం వంతెన సెంటర్‌లో గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళు ్ళ అర్పించి మాట్లాడారు. రాష్ట్ర ప్రజలందరూ 2024 లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవానికి ముఖ్యమంత్రి పదవిని కానుకగా ఇచ్చేందుకు 2024 లో జరిగే ఎన్నికలకు రాష్ట్ర ప్రజలంతా సిద్దంగా ఉన్నారన్నారు. నేడు పేద బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో సంతోషం వెల్లువిరుస్తుందని, జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని,ఈ సంతోషం కొనసాగించేందుకు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు సిద్దమయ్యారన్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు వైసిపి నేతలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, జడ్.పి.టి.సి సభ్యులు చింతలపూడీ లక్ష్మీనారాయణ, ఎం.పి.పి తుంగల సుమతీదేవి, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి గాజుల జయగోపాల్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా లతో పాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జగన్ పాలన పని అయిపోయింది

### మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట డిసెంబర్ 21 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జగన్ పాలన పని అయిపోయిం దని ప్రజలు జగన ప్రభుత్వానికి స్వస్తి పలికేందుకు ఆసన్నమై ఉన్నారని టిడిపి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ అన్నారు. గురువారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో దారులు మూసుకుపోయాయి అని ప్రతిపక్ష పార్టీ టిడిపి చేసిన యువగళం - నవశకం విజయవంతం కావడంతో రాష్ట్ర ప్రజల్లో తెలుగుదేశం పార్టీపై పూర్తి నమ్మకం వచ్చిందని జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. భోగాపురం మండలం పోలేపల్లి గ్రామంలో యువగళం - నవశకం వేడుకకు 5 లక్షల మందికి పైగా జనసందోహం హాజరై కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యిందన్నారు.నిన్న జరిగిన పోలేపల్లి యువగళం - నవశకం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడింది అని అన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణను ఒకే వేదికపై చూసిన తర్వాత వైఎస్సార్సీపీలో ఓటమి భయం మొదలైందన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు కాదు, ఇది ఒక నూతన అధ్యాయానికి నాది అని అన్నారు.

## విద్యార్థులకు ట్యాబులు పంపిణీ



**కంచికచర్ల డిసెంబర్ 21 మేజర్ న్యూస్ :** ధనవం తుల పిల్లలకు ధీటుగా పేదింటి పిల్లలకు డిజిటల్ విద్యావకాశాలు ఈ ప్రభుత్వం కల్పిస్తుందని నందిగామ శాసన సభ్యులు మొండితోక జగన్మోహన్ రావు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో గురువారం విద్యార్థులకు ట్యాబులు పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా ట్యాబులు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కె దక్కుతుం దన్నారు. గత పాలనలో ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే దుస్థితి నెలకొందన్నారు. గతంలో కనీస సదుపాయాలు లేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరే వారే కాదన్నారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చినాడు -నేడు ద్వారా కార్పొరేట్ పాఠశాలల కంటే మిన్నగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సకల సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, ఇంగ్లీష్ మీడియం విద్య, జగనన్న విదేశీ విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, సబ్జెక్టు టీచర్ కాన్సెప్ట్, పిల్లలకు ఉచితంగా ట్యాబులు పంపిణీ, మనబడి నాడు -నేడు ల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యారంగంపై జగనన్న విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఎమ్మెల్యే అభి వర్ణించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సహ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ చూడండి

### విలువైన బహుమతులు గెల్చుకోండి, ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో!




**గుంటూరు మేజర్ న్యూస్:** వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో బ్లాక్బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పిం చిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించనుంది. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో! మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్ కు చెందిన మాస్టర్ చెఫ్ అయిన అన్విత రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుంది. పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పోలిశెట్టి)ని తన బిడ్డకు తండ్రిగా ఎంచుకుంటుంది. అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించి తెలుసుకుని షాక్ అవుతాడు. సిద్ధూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిం దే. అన్విత ప్రయాణం తప్పకుండా అందరి హృదయాలను హత్తుకుంటుంది. అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో మురళీశర్మ, అభినవ్ గోమఠం, నాజర్, సోనియా దీప్తి, జయసుధ, తులసి, మహేష్ఆచంట, భద్రం తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. మహేష్ బాబు పి దర్శకత్వం, యూవీ క్రియేషన్స్ నిర్మాణం లో రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకు లను మెప్పించింది. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానున్న ఈ సినిమాను మీరూ మిస్సవకండి!

వరల్డ్ టెలివిజన్ప్రీమియర్ను మరింత ఉత్సాహపరిచే విషయం ఏమిటంటే, జీతెలుగులో సినిమా ప్రసారంసమయంలో, ఛానల్ ఒక ఆకర్షణీయమైన పోటీనినిర్వహిస్తోంది. సినిమాప్రసారం అంతటా ప్రేక్షకులు ఐదుప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కాంటెస్ట్లో పాల్గొనేందుకు వీక్షకులు క్యూఆర్కోడ్నుస్కాన్చేయవచ్చులేదా ఇచ్చిన నంబర్కుమిస్డ్కాల్ ఇవ్వవచ్చు. ప్రతి ప్రశ్న తరువాత లక్కీవిజేతలకు అద్భుతమైన బహుమతులు అందజేస్తారు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఈ ఆదివారం సాయంత్రం 6గంటలకు జీ తెలుగులో మాత్రమే, తప్పక చూడండి!.

## ఇండియన్ కోస్ట్ గార్డ్‌తో అమెజాన్ ఇండియా అవగాహన ఒప్పందం



**విజయవాడ మేజర్ న్యూస్ :** మాజీ సైనిక సిబ్బందికి కంపెనీలోని వివిధ విభాగాలలో పని చేసేందుకు, తన నిబద్ధతకు అనుగుణంగా కలుపుకొని పనిచేసే వర్క్‌ప్లేస్‌ను అందించేందుకు అమెజాన్ ఇండియా, రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ కోస్ట్ గార్డ్‌తో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా, తమ అనుభవజ్ఞులు, వారి కుటుంబాలకు అర్ధవంతమైన పని అవకాశాలను సృష్టించే ఉమ్మడి లక్ష్యం కోసం ఇండియన్ కోస్ట్ గార్డ్‌తో కలిసి పని చేసేందుకు తాము సంతోషిస్తున్నామని అమెజాన్ ఇండియా, జపాన్, ఎమర్జింగ్ మార్కెట్స్ పీపుల్ ఎక్స్‌పీరియన్స్ టెక్నాలజీ ఉపాధ్యక్షురాలు దీప్తి వర్మ తెలిపారు.

## సెంట్రమ్ బ్రాండ్ అంబాసిడర్‌గా కాజల్ అగర్వాల్




**గుంటూరు మేజర్ న్యూస్:** ప్రపంచంలోనే నంబర్ వన్ మల్టీవిటమిన్ బ్రాండ్ సెంట్రమ్, భారతదేశంలో తన కొత్త శ్రేణి మల్టీ విటమిన్, ప్రొటీన్‌ల శ్రేణిని విడుదల చేసేందుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నటి కాజల్ అగర్వాల్‌ను ప్రకటించింది. కాజల్‌తో కలిసి సెంట్రమ్ క్యాంపెయిన్ సమతుల్య ఆహారం ప్రాముఖ్యతను, పోషకాహార అంతరాలను భర్తీ చేసేందుకు ఆహారంతో పాటు మల్టీ విటమిన్‌లను చేర్చడాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది సెంట్రమ్ మద్దతుతో కాజల్ తన బహుళ పాత్రలను అంతరాయం లేకుండా నిర్వహించడాన్ని హైలైట్ చేస్తుంది.

## కూచిపూడి నాట్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు పోటీలో పాల్గొనున్న గొల్లనపల్లికి చెందిన జి.అశ్విని



**గన్నవరం, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** పెద్ద ఆవుటుపల్లికి చెందిన కూచిపూడి నాట్యాచారిని జి.వనజ చంద్రశేఖర్ సారథ్యంలో గొల్లనపల్లికి చెందిన జి.అశ్వినితో పాటు మరో 29 మంది చిన్నారులు ఈనెల 24న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ప్రదర్శన ఇవ్వడానికి వెళుతున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన సుమారు 7209 మంది కూచిపూడి కళాకారులతో భరత్ ఆర్ట్స్ అకాడమీతో పాటు ఏబీసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూచిపూడి కళా వైభవం మహా బృంద నాట్యం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ మహాకార్యక్రమములో 7209 మంది కళాకారుల ప్రదర్శన ఆహూతులను ఆకట్టుకోనుంది.కూచిపూడి నాట్యానికి వైభవం తీసుకువస్తుందని నాట్యచారిని జి. వనజ చంద్రశేఖర్ తెలిపారు. ఈ నాట్య ప్రదర్శన ద్వారా చిన్నారులను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నుండి సర్టిఫికేట్ లు అందజేస్తారని తెలిపారు. 5వ తరగతి చదువుతున్న అశ్విని జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు ప్రదర్శనలు చేసింది. నాట్య గురువు వనజా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తెలంగాణలో నాట్య ప్రదర్శన ఇచ్చేందుకు వెళ్ళడం సంతోషంగా ఉందని అశ్విని తల్లిదండ్రులు సతీష్, వెంకటలక్ష్మీ తెలిపారు.

## పోలీస్ శాఖలో పనిచేస్తూ పట్టుదలతో ఎస్సైగా ఎంపికైన నందివాడ కానిస్టేబుల్ జన్ను కల్పన



**నందివాడ,మేజర్ న్యూస్:** కష్టపడి పని చేస్తూ, లక్ష్యం, పట్టుదల ఉంటే అనుకున్నది సాదించవచ్చని నిరూపించిన కానిస్టేబుల్ కల్పన. నందివాడ పోలీసు స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జన్ను కల్పన ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఎస్సై పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణత సాదించి ఎస్సైగా ఎంపికైయ్యారు. కానిస్టేబుల్ గా శిక్షణ అనంతరం నందివాడ పోలీసు స్టేషన్లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి విధులు నిర్వహిస్తున్నారు. కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నా ఎస్సై ఉద్యోగం సాధించాలనే లక్ష్యాన్ని మరువకుండా విధులు నిర్వహిస్తున్న కల్పనాకు భగవంతుడు ద్వారా మరో అవకాశం వచ్చింది.ప్రభుత్వం మరోసారి ఎస్సై పోస్టుకు నోటిఫికేషన్ విడుదల చేసింది దీంతో ఈసారి ఎలాగైనా ఎస్సై ఉద్యోగం సాధించాలనే పట్టుదల,దృఢసంకల్పంతో పరీక్షలు వ్రాయగా బుధవారం విడుదలైన పరీక్షా ఫలితాల్లో ఎస్సైగా ఎంపికైయ్యారు. విషయం తెలుసుకున్న గుడివాడ డి.ఎస్.పి,పి. శ్రీకాంత్,రూరల్ సీఐ,కె. ఏసుబాబు,నందివాడ ఎస్సై పి.శిరీష తోపాటు తోటి ఉద్యోగులు,కానిస్టేబుల్ కల్పనాను అభినందించారు.

## బ్రేకింగ్ ద సైలెన్స్ పరిశోధనా గ్రంథం ఆవిష్కరణ



మచిలీపట్నం, మేజర్ న్యూస్ : సమకాలీన సామాజిక అంశాలు పై రచనలు చేసి ప్రతిష్టాత్మక నోబెల్, బుకర్ ప్రైజ్ లను గెలుచుకున్న ఆలిస్ మన్రో పై పరిశోధన చేయడం హర్షణీయం అని కృష్ణా విశ్వవిద్యా లయ ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీనియర్ లెక్చరర్ డా హాసిం రచించిన ' బ్రేకింగ్ ద సైలెన్స్ ' పరిశోధక గ్రంథం ను ఆచార్య జి జ్ఞానమణి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ దుర దృష్ట వశాత్తూ తన చూపు కోల్పోయిన పరిస్థితుల్లో కూడా డా.హాసిం తన పరిశోధనా విషయంలో కొత్త లోతులను చూడగలిగారు అని ప్రశంసిం చారు. సమకాలీన విషయాల పై పరిశోధనలను పర్యవేక్షణ చేసిన ఆచార్య ఎన్ ఉష ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా పి వీర బ్ర హ్మచారి, ప్రధానాచార్యులు ఆచార్య సుందర కృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమారీ, ఆంగ్ల విభాగం ఆచార్యులు దిలీప్, కంప్యూటర్ సైన్స్ విభాగం సహాయ ఆచార్యులు డా కిరణ్ కుమార్, డా బాబు రెడ్డి, ఆంగ్ల విభాగం పరిశోధకులు పాల్గొన్నారు.

## రిలేదీక్షలో మహిళా న్యాయవాదులు




గుడివాడ, మేజర్ న్యూస్: ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టును నిరశిస్తూ న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు దిగ్విజయంగా కొనసాగుతున్నారు. 4వ రోజు గురువారం దీక్షలో మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలో కూర్చున్నవారిలో జయసాయి మేఘన, కె దయామణి, సీహెచ్ వీర జయ, బి. కల్పనాదేవి, బీఎన్ మేరీ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం తక్షణమే ఈ చట్టాన్ని వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చట్టాన్ని ఉపసంహరించు కునేవరకూ ఆందోళనలను విరమించేది లేదని హెచ్చరించారు.

## అధికార పార్టీ ప్రజా ప్రతినిధి అనుచరులపైన కేసు నమోదు



జగ్గయ్యపేట డిసెంబర్ 21 మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన అధికార పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా గతంలో పనిచేసిన యర్రం శెట్టి ఆంజనేయులు, అతని స్నేహితులైన ముక్కాల గోపి, ఉద్దగిరి గోపి అను వార్లు పట్టణానికి చెందిన భక్తవత్సల మార్టిన్ అనే అతన్ని మరికొంతమందిని, ట్రాన్స్ జెండర్స్ బ్లాక్ మెయిల్ చేస్తూ, బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు గతంలో వారిపై పలు కేసులు నమోదయినట్లు విదితమే. ఈ మధ్యకాలంలో భక్తవత్సల మార్టిన్ ఇచ్చిన రిపోర్ట్ పై కేసు నమోదు చేసి వారిని కోర్టుకి హాజరుపరచి విచారణ నిమిత్తం రెండు రోజులు కస్టడీలోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నట్లు తెలిపారు. వీరు వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధికి అనుచరులుగా ఉంటూ ఆయన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన వారిపైనే కేసులు నమోదు కావడం పట్టణంలో చర్చనీయంగా మారింది. వీరిపైన గతంలో కూడా వివిధ రకాల నేరారోపణ చేస్తున్నట్లు వారిపై కేసులు పోలీసులు నమోదు చేశారు. ఆ ప్రజా ప్రతినిధి గెలుపు కోసం, ఆయనకు ఫాలోవర్స్ గా ఉంటూ, నమ్మిన వారిపైనే ఈ విధంగా అక్రమ కేసులు పెట్టడంపై వారి కుటుంబీకులు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



జగ్గయ్యపేట డిసెంబర్ 21 మేజర్ న్యూస్ : కష్టాల్లో ఉన్న పేదలను అత్యవసరంగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఆదుకుంటుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగృహంలో ఇటీవల కాలంలో మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన నియోజకవర్గంలోని మాచినేని పాలెం గ్రామానికి చెందిన ప్రసాద్ కు 1 లక్ష 20 వేల రూపాయలు, కంభంపాడు గ్రామానికి చెందిన గూడూరు కృష్ణ రెడ్డి కు 60వేల రూపాయలు, కొణతమాత్మకూరు గ్రామానికి చెందిన అజెండ్ల వేణు బాబుకి 1 లక్ష 30 వేల రూపాయల చెక్కులను రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను లబ్ధిదారులకు అందివ్వడం జరిగింది.

# అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి



అవనిగడ్డ మేజర్ న్యూస్ : అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన దీక్షలకు జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు 10 వ రోజు గురువారం ఐసిడిఎస్ కార్యాలయం ముందు నిరసన తెలియచేస్తూ ఉండగా శేషుబాబు వెళ్లి అంగన్‌వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపారు. 400 సంవత్సరాలుగా జగన్‌మోహన్‌రెడ్డి భాధ్యత మరచి ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛను హరించి కేసులతో వేదిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగులు తన న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గత 9 రోజులుగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం వారి డిమాండ్‌లను పరిశీలించకుండా వారి ఉద్యమాన్ని అణచి వేసే దోరణిలో ఆలోచించడం సమంజసం కాదన్నారు. గత ప్రభుత్వ హాయంలో అంగన్‌వాడీ ఉద్యోగులకు 10500 రూపాయలు గౌరవ వేతనం ఇచ్చేవారని, వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత కేవలం 1000 రూపాయలు మాత్రమే పెంచారన్నారు. పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ ఉద్యోగులకు ఎన్నో వాగ్దానాలు చేశారని, వాటిని ఎందుకు అమలు పరచడం లేదన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగులను బెదిరిస్తూ విధుల నుండి తొలగిస్తామని ఆందోళన విరమించాలని బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. అంగన్‌వాడీలు అక్రమమైన కోర్కెలు కోరడం లేదని, సుప్రీం కోర్టు కూడా వీరికి అనుకూలంగానే తీర్పు ఇచ్చిందని గుర్తు చేస్తూ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చాల్సిన భాద్యత ప్రభుత్వంపైనే ఉందని ప్రభుత్వం అది విస్మరించి అణచివేత దోరణిని అవలంభిస్తున్నారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు జగన్‌మోహన్‌రెడ్డి వేదింపులు తట్టుకోలేక ఆత్మహత్యా ప్రయత్నాలు చేయడం వంటి ఘటనలు జగన్‌మోహన్‌రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నేతలు, వీర మహిళలు పెద్ద ఎత్తున అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## అతిపెద్ద ట్రక్కింగ్ టెర్మినల్‌లలో ఒకటైన భివాండి మెగా గేట్‌వేని ప్రారంభించిన డెలివరీ

విజయవాడ మేజర్ న్యూస్ : భారతదేశపు అతిపెద్ద పూర్తి సమీకృత లాజిస్టిక్స్ ప్రొవైడర్ అయిన డెలివరీ లిమి టెడ్ భివాండిలో తన అతిపెద్ద మెగా-గేట్‌వేని విజయవంతంగా ప్రారంభించింది. 1,200,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన భివాండి ట్రక్కింగ్ టెర్మినల్ భారతదేశంలోని అతిపెద్ద లాజిస్టిక్స్ సౌకర్యాలలో ఒకటి. ఆటోమేటెడ్ హబ్, క్రమబద్ధీకరణ, రిటర్న్ లు, సరుకు రవాణా కార్యకలాపాలను డెలివరీ పార్సిల్, పార్ట్-ట్రక్‌లోడ్ సరు కు రవాణా వాల్యూమ్‌ను ఏకకాలంలో నిర్వహించగల సామర్థ్యాన్ని మిళితం చేస్తుంది. ఆటోమేటెడ్ గేట్‌వే 196 డాకింగ్ స్టేషన్‌లను కలిగి ఉంది. 8,000 టన్నులకు పైగా సరుకు రవాణా చేయడానికి రూపొందించబడింది. దీని ద్వారా ప్రతి 54 సెకన్లకు ఒక వాహనం చొప్పున ప్రతిరోజూ 1600 వాహనాలు ప్రయాణి స్తాయి. ఫెసిలిటీ యొక్క ఆటోమేషన్ సిస్టమ్, ఫాల్కన్ ఆటోటెక్ (డెలివరీ ఇన్వెస్ట్ చేసిన కంపెనీ)చే అభివృద్ధి చేయబడింది, అమలు చేయబడింది. ఇది 1.8 కి.మీ ఇంటిగ్రేటెడ్ డబుల్-డెక్ క్రాస్-బెల్ట్ సార్టర్‌లను కలిగి ఉంటుంది. 5 కి.మీ.లకు పైగా మెటీరియల్ రవాణా వ్యవస్థలను కలిగి ఉంది. గంటకు 32,000 షిప్‌మెంట్ లు, 17,000 ఫ్రైట్ యూనిట్లను ప్రాసెస్ చేయడానికి వీలైన ఏర్పాట్లు ఉన్నాయి. డెలివరీ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాహిల్ బారువా మాట్లాడుతూ, "మా విస్తరించిన భివాండి గేట్‌వే ప్రపంచ స్థాయి సేవా విశ్వసనీయత, సామర్థ్యాన్ని కొనసాగిస్తూ ముంబై, వెస్ట్ జోన్ యొక్క లార్జ్, ఎస్ ఎంఈ సరుకు రవాణాదారుల సామర్థ్యాన్ని పెంచడానికి మాకు సహాయం చేస్తుంది. ఇందులో మా పెట్టుబడులు ఫెసిలిటీ యొక్క అత్యాధునిక ఆటోమేషన్ సిస్టమ్‌లు మా నెట్‌వర్క్ కు, పరిశ్రమకు పెద్దగా కొత్త ప్రమాణాన్ని నిర్దే శించడం ద్వారా సామర్థ్యం, వేగంలో మెరుగుదలలను రూపొందించడానికి మాకు సహాయ పడతాయి" అని అన్నారు. అప్‌గ్రేడ్ చేయబడిన సదుపాయం వ్యూహాత్మకంగా భారతదేశంలోని అత్యంత రద్దీగా ఉండే లాజిస్టిక్ కారిడార్‌లలో ఒకటిగా ఉంది. న్యూ ఢిల్లీ-ముంబై ఎక్స్‌ప్రెస్‌వే ద్వారా రాజధానికి తిరుగులేని కనెక్టివిటీని ఉపయోగించుకోడానికి కూడా ఇది బాగా ఉపయోగపడుతుంది. 2021లో హర్యానాలోని టౌరులో మా మొదటి కేంద్రం అందుబాటు లోకి వచ్చిన తర్వాత ఇది కంపెనీకి రెండవ మెగా-కేంద్రం. బెంగుళూరులో మూడవ మెగా కేంద్రం కూడా 2024లో అం దుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు.

### ఆరోగ్యశ్రీ తో ఉచితంగా అరుదైన శస్త్ర చికిత్సలు

# విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం





మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద రోగులకు ఉచితంగా అరుదైన శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వైద్యులు కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో తుంటి ఎముక మార్పిడి, ఆర్థోస్కోపిక్, ఇలిజరోవ్ శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. లక్షలాది రూపాయలు వెచ్చించాల్సిన అవసరం లేకుండా పేద ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ అండతో ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోగలిగారు. గుడ్లవల్లేరు మండలం చంద్రాల గ్రామానికి చెందిన పొలగాని జనార్ధన్(60సంవత్సరాలు) తనకు తుంటిలో నొప్పి ఉండి కుంటుకుంటూ నడిచేవాడని చికిత్స కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరగా గత నవంబర్ నెల 30వ తేదీన వైద్యులు తుంటికీలు మార్పిడి శస్త్ర చికిత్స చేశారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం కుదుటపడటంతో ఆసుపత్రి నుండి బుధవారం డిశ్చార్జ్ చేశారు. కృత్తివెన్ను మండలం దళితవాడకు చెందిన వడ్డీపోగు సుజికుమార్ (19సం.) తాను కిందపడి ఏసీఎల్ లిగమెంటు తెగిపోయి మోకాలు పక్కకు వెళ్లిపోవడంతో చికిత్స కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరగా ఈనెల ఒకటో తేదీన వైద్యులు ఆర్థోస్కోపిక్ శస్త్ర చికిత్స చేశారు. అప్పటినుండి విశ్రాంతి తీసుకుని ఇటీవల పరీక్షించగా నడిచేటప్పుడు నొప్పులు లేవని మోకాలు పక్కకు పోకుండా బాగవడంతో బుధవారం అతనిని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేశారు. గూడూరు మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన గజ్జల హర్షవర్ధన్(17 సంవత్సరాలు) తనకు కుడి మోకాలు వంకర ఉండి చికిత్స కోసం ప్రభుత్వ ఆస్పత్రిలో చేరగా గత నవంబర్ నెల 14వ తేదీన వైద్యులు శస్త్ర చికిత్స చేసి ఇలిజరవ్ రింగ్ బిగించి వంకర కాలును సరిచేశారు. ప్రస్తుతం ఆ తర్వాత కొంతకాలం విశ్రాంతి తీసుకుని నొప్పి తగ్గి బాగా నడవగలుగుతుండటంతో ఈ నెల 17వ తేదీన ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేశారు. శస్త్ర చికిత్సల అనంతరం వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకం కింద ఆర్థిక సహాయం కూడా మంజూరు చేసింది. కీళ్ల ఎముకల డాక్టర్ డి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో వైద్యులు టి హరీష్, నవీన్, ఎం శ్రీనివాస్, ఉషారాణి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజాబాబు శస్త్ర చికిత్స చేసిన డాక్టర్లను, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రమేష్, ఆర్ ఎం ఓ డాక్టర్ నిరంజన్ కుమార్, వైద్య సిబ్బందిని అభినందించారు. ముమ్ముందు ఇలాంటి వైద్య సేవలు మరెన్నో చేసి పేద ప్రజలందరినీ ఆదుకోవాలని సూచించారు.



## ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విజయవాడ రూరల్, మేజర్ న్యూస్: రూరల్ మండలం గొల్లపూడిలోని మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిమకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమానికి, ఏపీ సమగ్ర అభివృద్ధికి సీఎం జగన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. సీఎం జగన్ తరహాలోనే మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేదలు, అణగారిన వర్గాల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తూ, ఎంతో శ్రమిస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 85 శాతం పోలింగ్ లక్ష్యంగా ఓటర్లకు అవగాహన







## స్వీప్ పరిధిలో నియోజకవర్గాల్లో కార్యక్రమాలు

## ఎన్టీఆర్ కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో ఎన్టీఆర్ జిల్లాలో కనీసం 85 శాతం పోలింగ్ నమోదు లక్ష్యంగా ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. విజయవాడ, డీఆర్ఎం బంగ్లా సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపం రోడ్డు వద్ద గురువారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్ డిల్లీరావు నేతృత్వంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎద్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కింద ఓటరు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీని కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, వాకర్స్ తదితరులతో కలిసి జెండీ ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) 2011లో స్వీప్‌ను ప్రారంభించిందని.. దీంతో తర్వాత జరిగిన ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చాయని.. అందువల్ల ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈసీఐ, రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి ముకేష్ కుమార్ మీనా మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2019లో జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో సగటు పోలింగ్ శాతం 85 కాగా.. విజయవాడ పరిధిలోని మూడు నియోజకవర్గాల్లో 66 శాతంగా ఉందని.. అందువల్ల దీన్ని కూడా 85 శాతానికి చేర్చేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యాన్ని తెలియజేసి.. ఉదాసీనత వైఖరిని తొలగించి ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. ఈవీఎంతో ఓటు వేసే విధానంపైనా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక్ష సంక్షిప్త సవరణ-2024 కింద ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్ ప్రక్రియ దాదాపు పూర్తయిందని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమం ద్వారా ఓటు నమోదు, ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ఓటు మార్పు, ఈవీఎంతో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓటుకు సంబంధించి బీఎల్‌వోల నుంచి సమాచారం పొందొచ్చని.. అదే విధంగా ఓటర్ హెల్ప్‌లైన్, ఓటర్ సర్వీస్ పోర్టల్ వంటి ఆన్‌లైన్ వేదికల నుంచి కూడా సమాచారం తెలుసుకోవచ్చని.. కమిషనర్ వివరించారు. కార్యక్రమంలో విజయవాడ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) కేవీ సత్యవతి, కలెక్టరేట్, వీఎంసీ అధికారులు, సిబ్బంది, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 22వ డివిజన్‌లో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి 51వ పుట్టినరోజు వేడుకలు స్థానిక కృష్ణలంక 22వ డివిజన్ లోని మలేరియా హాస్పిటల్ దగ్గర స్థానిక కార్పొరేటర్, వీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ తాటిపర్తి కొండారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వైస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు, ఉర్దూ స్కూల్ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పిల్లలకు పెన్నులు, పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. చేసిన ప్రమాణానికి ఇచ్చిన మాటకు కట్టుబడి నిలబడే ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన మహోన్నతమైన అభ్యుదయ భావాలు ఉన్న గొప్ప దార్శినికుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యం కల్పిస్తూ వారి ఉన్నతికి తోడ్పాటు అందిస్తున్న గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు ఉన్నతంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో వారి ప్రాథమిక అవసరాలను తానే సమకూరుస్తూ అన్ని విధాల అండగా నిలబడుతున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అన్ని వర్గాల ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉందన్నారు. చిన్నారులకు మామయ్యగా అక్క చెల్లెమ్మలకు అన్నయ్యగా అవ్వ తాతలకు మనవడిగా వారి అవసరాలు తీరుస్తూ సంక్షేమ సారధిగా వారికి అండగా నిలబడుతున్నాడని అన్నారు.

# గుడివాడ వైసీపీ కార్యాలయంలో సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు





## పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కొడాలి నాని

## రక్త దానం చేసిన వైసీపీ శ్రేణులు

**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలను పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కొడాలి నాని కేక్ కట్ చేసి నేతలకు తినిపించారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని కొడాలి నాని ప్రారంభించగా యువత, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. తొలుత స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే నాని, పార్టీ నేతలు పూలమాలతో నివాళులర్పించారు. సీఎం జగన్ ఆరోగ్యంతో, ఐశ్వర్యంతో ఉంటూ రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తూ ముఖ్యమంత్రిగా నిండు నూరేళ్లు కొనసాగాలనీ ఎమ్మెల్యే కొడాలి నాని ఆకాంక్షించారు. శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. ఈ వేడుకల్లో గుడివాడ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, మార్కెట్ యార్డ్ చైర్మన్ మట్టా నాగమణి జాన్ విక్టర్, ఎంపీపీ పేయ్యల ఆదాం, వైసీపీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, రాష్ట్ర కార్యదర్శి అద్దేపల్లి పురుషోత్తం, పార్టీ సీనియర్ నాయ కులు మండలి హనుమంత రావు, పాలేటి చంటి, గాదే రామలింగారెడ్డి, ఆంజనేయ ప్రసాద్, ఏలేటి విలియం జోషి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, వెంపల అప్పారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, ముస్లిం సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్,లోయ రాజేష్, చుండూరి శేఖర్, మామిళ్ళ ఎలీషా, జ్యోతుల సత్యవేణి, వెంపటి సైమన్, మహిళ విభాగ అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, లీగల్ సెల్ నాయకులు కె మురళి, కొల్లిపర సాయి సుబ్రహ్మణ్యం, సాయన నాగబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, గుత్తా నాని, అడపా పండు, యార్లగడ్డ సత్య భూషణ్, గిరి బాబాయ్, ట్రేడ్ యూనియన్ నాయకులు తులిమిల్లి ఏషయ్య, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.



# 17వ డివిజన్‌లో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి దేవినేని అవినాష్ ఆదేశాల మేరకు స్థానిక 17వ డివిజన్ లోని ఆర్.సి.యం స్కూల్ దగ్గర ఉన్న దివంగత మహానేత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డివిజన్ కార్పొరేటర్ తంగిరాల రామిరెడ్డి ఆధ్వర్యంలో వైట్ హౌస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జగనన్న జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొని 50 కేజీల కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా తూర్పు నియోజకవర్గం ఇన్చార్జి దేవినేని అవినాష్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత డివిజన్ లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు రిటైనింగ్ వాల్ నిర్మాణం, కమ్యూనిటీ హాలు పునర్నిర్మాణం, డ్రైనేజ్ సమస్యల పరిష్కారం గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జి.కొండూరు ఎంపీపీ కార్యాలయంలో..

# ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు ఎంపీపీ కార్యాలయంలో జి. కొండూరు మండల పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొని స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి కొండూరు మండల పార్టీ కన్వీనర్ లీల శ్రీనివాస్, జడ్పిటిసి సభ్యులు మందా జక్రధర రావు, వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు, జి.కొండూరు మండల సచివాలయ కన్వీనర్ కాజా బ్రహ్మయ్య, జి కొండూరు గ్రామ సర్పంచ్ మండల అరుణ, సున్నంపాడు గ్రామ సర్పంచ్ దేశం సుధాకర్ రెడ్డి, గుర్రాజుపాలెం గ్రామ సర్పంచ్ తమటం వెంకటరామయ్య, జి. కొండూరు సొసైటీ అధ్యక్షులు వేములకొండ రాంబాబు, కవులూరు సొసైటీ అధ్యక్షులు ఓంకార్ బాబు, కో ఆప్షన్ నెంబర్ హుస్సేన్, జి.కొండూరు గ్రామ పార్టీ కన్వీనర్ వేములకొండ విష్ణు, వేములకొండ సాంబయ్య, చెన్నూరు సుబ్బారావు, పసుపులేటి రమేష్ బేతపూడి,ఏసు, పెండెం రాజేంద్ర, మల్లేశ్వర రావు, బట్టపర్తి రాజు, సూది రెడ్డి సురేష్, బేతపూడి నర్సయ్య,ప్రజ్జురు నాగమల్లేశ్వరరావు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు



**జగ్గయ్యపేట డిసెంబర్ 21 మేజర్ న్యూస్ :** ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ సేవలందిస్తున్న జననేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పలువురు నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రసాద్ బాబు మాట్లాడుతూ సంక్షేమం - అభివృద్ధి పరమావధిగా భావిస్తూ రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాల న్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు మరొకసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.అనంతరం ప్రభుత్వ ఆస్పటల్‌లో బాలింతలకు, రోగులకు పండ్లు, బెడ్స్ పంపిణీ చెయ్యడం జరిగింది. అదేవిధంగా 15మంది వికలాంగులకు వాకర్స్ అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఓట్లకోసం మోసం చేస్తున్న చంద్రబాబుకు ప్రజలు గుణపాఠం చెప్పాలి





**గుడివాడ, మేజర్ న్యూస్:** ఓట్ల కోసం ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబుకు ప్రజలు గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే కొడాలి నాని కోరారు. విక్టరీ బాప్టిస్ట్ చర్చి అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి, విశ్వాసులు, దైవ సేవకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గుడివాడ డివిజన్ పరిధిలోని పలు చర్చిల అభివృద్ధికి నగదు చెక్కులను అందజేశారు. అసోసి యేషన్ సమకూర్చిన నూతన వస్త్రాలను ఎమ్మెల్యే నాని పాస్టర్లకు పంపిణీ చేశారు. రాష్ట్రంలో మత సామరస్యం పాటిస్తూ పేదల ఉన్నతికి కృషి చేస్తున్న జగన్ పై, చంద్రబాబు మత రాజకీయాలు చేయడం దుర్మార్గమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాలతో కలిసి జగన్ యుద్ధం చేస్తుంటే, పెత్తందారులతో కలిసి చంద్రబాబు, పవన్ యుద్ధం మొదలెట్టారన్నారు. ఎంత మంది కలిసి వచ్చినా దైవ బలం, ప్రజల ఆశీస్సులు ఉన్న జగన్ ను ఏం చేయలేరని ఎమ్మెల్యే కొడాలి నాని పునరుద్ఘాటించారు. పేద ప్రజల ఉన్నతికి జగన్ పనిచేస్తుంటే, ఓట్ల కోసం చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నాడని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్రంలో పేద వర్గాలందరూ సీఎం జగన్ కు మద్దతుగా నిలిచి, ప్రతిపక్షాల కుట్రపూరిత రాజకీయాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో దైవ సేవకులు పండు మద్దాలి, వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ సెల్ జోన్ కన్వీనర్ విక్టర్ పాల్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్, సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా యువజన విభాగ కన్వీనర్ మెరుగుమాల కాళీ, రెవరెండ్ అప్పికట్ల జాషువా, వెంపటి సైమన్, అగ్గి రాముడు, పెద్ద సంఖ్యలో దైవ సేవకులు, క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

## లక్ష్మీసాయి మందిరంలో అన్నదానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** లక్ష్మీసాయి మందిరంలో ప్రతి గురువారం అన్నదానం నిర్వహిస్తున్నారు. 3 వ వార్డులోని నూతనంగా నిర్మాణం చేపట్టనున్న లక్ష్మీ సాయి మందిరంలో గత నూట ఎనిమిది రోజులుగా సాయి బాబా వారికి లక్ష్మీ అమ్మవారికి ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ప్రతి గురువారం అన్నదానం నిర్వహిస్తున్నారు. అన్నదాన కార్యక్రమంలో భాగంగా ప్రతి వారం 108 మంది భక్తులకు తగ్గకుండా అన్నదానం నిర్వహిస్తున్నారు. త్వరలో ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## జనవరి నుండి వై.ఎస్.ఆర్ ఫించను కానుక లబ్ధి ఎంపు



**గన్నవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్ననవరత్నాలులో భాగంగా వై.ఎస్.ఆర్ ఫించను కానుక పథకం ద్వారా జనవరి 2024 నుండి వృద్ధాప్యం, ఒంటరి మహిళా, వితంతువు కల్లుగీత, చెప్పులు కుట్టే కార్మికులు, ఫిషరీస్ ఫించను లబ్ధి రూ.2750/- నుండి రూ.3000లు లబ్ధి పెంచుతున్నట్లు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. వాలంటీర్లు గౌరవ వేతనం కుడా పెంచినట్లు అని ఎం.పి.డి.ఓ జి.ఎస్.వి శేషగిరి రావు తెల్పినారు అలాగే ఉంగుటూరు గ్రామంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్రెడ్డి జన్మదిన దినోత్సవం సందర్భంగా చిత్ర పటానికి వాలంటీర్లు, వైయస్సార్ పెన్షన్ కానుక లబ్ధిదారులు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కి పాలాభిషేకం చేసారు. తదుపరి గ్రామస్థులకు స్వీట్స్ పంచి కేక్ కటింగ్ చేసి ఉన్నారు.

# గొల్లనపల్లి లో జగనే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి ?




**గన్నవరం, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదని జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు. గన్నవరం మండలం గొల్లనపల్లిలో గురువారం పల్లెకిపోదాం-ఆంధ్రప్రదేశ్ కి జగనే ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ గ్రామంలో వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన బోర్డ్ ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అని అన్నారు. ప్రతి నెల 1వ తేదీన వాలంటీర్లు ఉదయాన్నే తలుపు తట్టి ఫెంక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా తన పాదయాత్రలో చెప్పిన నవరత్నాలలోని ప్రతి హామీని అమలు చేయడం జరిగిందన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీ అమలుచేసి సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మోరం నాగరాణి, వైఎస్సార్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు గణపవరపు వెంకయ్య, ఈఓఆర్డీ కె. వెంకటేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి కె.మారుతీప్రసాద్, గ్రేడ్ 5 సెక్రటరీ యన్.శివనాగరాజు, వెల్ఫేర్ షేక్ ఇమామ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువగళం - నవశకం విజయవంతం

## మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్:** పట్టణం లోని కాకాని నగర్లో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కార్యాలయంలో గురువారం నాడు నిన్న భోగాపురం మండలం పోలేపల్లి గ్రామంలో యువగళం - నవశకం సభ విజయవంతం కావడంతో ఒక ప్రకటనలో మాట్లాడుతూ యువగళం నవశకం వేడుకకు 5 లక్షల మందికి పైగా జనసందోహం హాజరై కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయ్యింది అన్నారు.టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టీడీపీ ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణ ను ఒకే వేదికపై చూసిన తర్వాత వైఎస్సార్సీపీలో ఓటమి భయం మొదలైంది.తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా టీడీపీ, జనసేన పొత్తు చారిత్రాత్మకం, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కు ఇది చాలా అవసరం.టీడీపీ,జనసేన పొత్తు రెండు పార్టీల వ్యక్తిగత ప్రయోజనాల ఏర్పాటు చేసుకుంది కాదు. ఈ పొత్తు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసుకుంది.టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్న రోజే వైఎస్ఆర్సీపీకి ఓటమి ఖాయమైంది.జగన్ రెడ్డి అక్రమాలకు, అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు వస్తే ఈ వైకాపా అరాచక ప్రభుత్వం మూడు నెలల్లో కూలిపోతుంది.జగన్ రెడ్డి విద్య, వైద్యం, రహదారులతో సహా అన్ని రంగాలను నాశనం చేసి,రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను మార్చారు.రాష్ట్ర ప్రజలకు ఉపాధి, మెరుగైన వైద్యం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యతను టీడీపీ,జనసేన తీసుకుంటాయి.వచ్చే ఎన్నికల్లో ఓటమిని ముందే ఊహించిన తాడేపల్లి ప్యాలెస్ జగన్ రెడ్డి ఎమ్మెల్యేలను బదిలీ చేసే పనిలో పడ్డాడు.ఓటమి భయంతోనే ఎమ్మెల్యేలను బదిలీ చేసి కొత్త ముఖాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేయాలని ప్రయత్నిస్తున్నాడు. 2024లో ఆంధ్రప్రదేశ్లో మార్పు అత్యవసరం. ఆ మార్పు తీసుకురావడానికి టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పాటు అవుతుంది. చంద్రబాబు నాయుడు లాంటి విజన్ ఉన్న నాయకుడు కావాలి అన్నారు.



# యంత్రాలకే మొగ్గు చూపుతున్న రైతులు

## బురద మట్టిలోనూ ముమ్మరంగా కోతలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మిచాంగ్ తుఫాన్ వల్ల మునిగి పోయిన పంట పొలాలను రైతులు యాంత్రీకరణ ద్వారా కోతలు కోస్తున్నారు. కూలీల ద్వారా కోతలు కోసేందుకు రైతులు ముందుగా ఆశక్తి చూపినప్పటికి ఎకరానికి 13 నుండి 16 వేల రూపాయలు ఖర్చు అవుతుండటంతో పెట్టుబడులు పెట్టలేక యాంత్రీకరణ వైపు దివిసీమ రైతాంగం మొగ్గు చూపుతున్నారు. కోతలు కోయడానికి ఎకరానికి 8 వేల నుండి 10 వేల రూపాయలు కూలీలు ఆశిస్తుండగా రెండు లేక మూడు పర్యాయాలు పనలు తిరగవేసేందుకు మరో ముడు వేలన్నర కుప్పలు వేసేందుకు 5 వేల రూపాయలు హెచ్చించి రావాల్సి ఉండటంతో రైతులు ఎకరానికి యాంత్రీకరణ ద్వారా 7 వేల రూపాయల పెట్టుబడితో నూర్పులు శ్రమ సైతం నూరుస్తున్నారు. యాంత్రీకరణకు గంటకు 3 వేల రూపాయలు కాగా, బురదలో యాంత్రీకరణ ద్వారా కోసేందుకు ఎకరానికి 2 గంటల సమయం పట్టాల్సి రావడంతో ఆరువేలన్నర నుండి ఏడు వేల రూపాయల వరకు ఎకరం పంట పొలం రైతులు నూరుస్తున్నారు. యాంత్రీకరణ ద్వారా రైతులకు 8 నుండి 10 వేల రూపాయలు, సమయం కూడా ఆదా అవ్వడంతో రైతాంగం యాంత్రీకరణకే మొగ్గు చూపుతున్నారు. వాతావరణం అనుకూలంగా మరొక 10 రోజుల పాటు కొనసాగితే 90 శాతం పైగా రైతులు గట్టెక్కే అవకాశాలు ఉన్నాయని రైతులు తెలుపుతున్నారు.

## 8 వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ల పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. మండలంలో 8 వ తరగతి చదువుతున్న 290 మంది విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబ్లను పింపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పరీక్షలలో ఉన్నత ఫలితాలు సాధించేందుకు జిల్లా పరిషత్ నిధులతో జగనన్న స్ఫూర్తితో ట్యాబ్లను పంపిణీ చేశారు. ఈ ట్యాబ్లను ఎం.ఇ.ఒ 2 అన్నపరెడ్డి పిచ్చయ్య 20 వ తేది బుధవారం కాకినాడ ఆర్.జె.డి.ఎస్ కార్యాలయం నుండి తీసుకురాగా వాటిని పంపిణీ చేయడం జరిగిందని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. మండలంలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 315 ట్యాబ్లను పంపిణీ చేయగా 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జగనన్న స్ఫూర్తి స్టడీ మెటీరిల్ను మండలంలోని 346 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వర రావు, రాష్ట్ర యువజన సహాయ కార్యదర్శి గాజుల జయగోపాల్, ఎం.ఇ.ఒ ఎన్ శివశంకరరావు, ఎం.ఇ.ఒ 2 అన్నపరెడ్డి పిచ్చయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 25వ తేది సోమవారం అరుణాచలంకు ప్రత్యేక ఆర్టీసీ సర్వీసు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ, దివిసీమ ప్రాంత గ్రామాల ప్రజలు, భక్తుల సౌకర్యార్థం ఏపిఎస్ఆర్టిసి ప్రతి నెల పౌర్ణమికి అరుణాచల గిరి ప్రదక్షణ కోసం ప్రత్యేక సర్వీసు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కె హనుమంతరావు గురువారం విలేకరులకు తెలిపారు. 25 వ తేది సాయంత్రం 5 గంటలకు అవనిగడ్డ నుండి సర్వీసు బయలు దేరి రేపల్లె, కాణిపాకం, అర్ధవీడు, సిరిపురం, అరుణాచలం వెళ్ళి 26 వ తేది పౌర్ణమి రోజు దైవదర్శనం, అరుణాచల గిరి ప్రదక్షణ చేసుకున్న అనంతరం కంచి విష్ణు కంచి, కామాక్షమ్మ గుడి, తిరుతుని, శ్రీకాళహస్తి, దేవాలయాల దర్శ నం అనంతరం అవనిగడ్డ కు 28 వ తేది గురువారం చేరుకుంటుం దన్నారు. ఈ ప్రత్యేక బస్సు సర్వీసు రిజర్వేషన్ సౌకర్యం కలదని, ముందు సీట్లు కావలసిన వారు త్వరగా రిజర్వేషన్ చేసుకోవాలన్నారు. ఈ బస్సుకు టికెట్లు ఆన్ లైన్ ద్వారా కానీ, ఎటిబి ఏజెంట్ల వద్ద కానీ రిజర్వేషన్ కౌంటర్ వద్ద కానీ పొందవచ్చని ఒకొక్కరికి 3 వేల రూపాయలు బస్సు చార్జీ అని రిజర్వేషన్ కౌంటర్ ఫోన్ నెంబర్ 7036335079 ను సంప్రదించాలన్నారు.



## అక్రమ గ్రావేల్ ఇసుక రవాణాను అరికట్టాలి

**నందిగామ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్:** మండలం లోని పెద్దవరం గ్రామంలో నిర్మిస్తున్న క్రక్స బయోటెక్ రెండో కంపెనీ ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం ఏటువంటి అనుమతులులేకుండ, అక్రమంగా గ్రావెల్ ఇసుక అధికార పార్టీ నాయకుల అండదండలతో రాత్రులు అక్రమంగా క్రక్స్ కంపెనీవారు రవాణా చేస్తున్నారని నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ ఆరోపించారు. చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామ శివారు కాత్రేన్ పల్లి వద్ద కృష్ణా నదిలో ఇసుక తీసి జె.సి.పి టిపర్లు, ట్రాక్టర్లు ద్వారా అర్ధరాత్రి అధికార పార్టీ నాయకులు అండదండలతో అక్రమంగా ఇసుక తీసుకువచ్చి నిర్మాణం కొరకు తీసుకువస్తున్నారని అన్నారు. మరి కొంత ఇసుకను తెలంగాణ రాష్ట్రానికి అర్ధరాత్రి లారీలతో తరలిస్తున్నారని వీరాస్వామిన్ తీవ్రంగా ఆరోపించారు.అక్రమ ఇసుక అరికట్టాలని అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా నందిగామ ఆర్డీవోకి మెమోరాండం అందజేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు (బుజ్జి)ఇంటూరిసీతయ్య, పసుపులేటి పుల్లయ్య, పిచ్చయ్య, నంబూరు లక్ష్మీనారాయణ, రాటకొండ రమణ,ఐలపొగు వెంకటేశ్వరావు, గర్మిడి సత్యనారాయణ, మునగచెర్ల సర్పంచి నరసింహయ్య, అడవిరావులపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారు రోశయ్య,పెసరమల్లి మరిదాసు, ఎస్.కె నాగుల్ మీరా తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమ్మెకు సంఘీభావం తెలిపిన సీపీఐ నాయకులు



**గన్నవరం, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** అంగన్‌వాడిల సమస్యలు వెంటనే పరిష్కరించాలని గన్నవరం నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు. గన్నవరం సీడీపీఓ కార్యాలయంలో గన్నవరం సెక్టార్ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్ యూనియన్ చ్చేస్తున్నాన సమ్మె 10 వ రోజున రిలే నిరాహార దీక్షకు సిపిఐ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పి వాసుదేవరావు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు హక్కుల కోసం పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. రాష్ట ప్రభుత్వం గత 10 రోజులు గా సమ్మె చేస్తుంటే పట్టించుకోని సియం జగన్ మోహన్ రెడ్డి అని విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని లేని పక్షన అంగన్వాడీ ల ఆగ్రహానికి ప్రభుత్వం కూలి పోతుందని హెచ్చరించారు. పట్టణ కార్యదర్శి కాత్రగడ్డ రామచంద్ర జోషి మాట్లాడుతూ ఎమ్మెల్యేలకు పెంచిన జీతాలు అంగన్వాడీ కార్యకర్తలు అడుగుతున్న న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పట్టించుకోక పోవటం జగన్ మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కట్టవరపు విజయరావు, ఎన్ మోహన్ రావు,సి హెచ్ భవాని ప్రసాద్, శేషగిరిరావు, ఆర్ రాజేష్, సిహెచ్ వెంకటేశ్వరవు, కె.మోహన్ రావు, విశ్రాంత అధ్యాపకులు గన్నే వెంకట్రావు సీపీఎం నాయకులు కె వెంకటేశ్వరవు, తాతాబాయ్, రమాదేవి,సాంభ, లక్ష్మీ, పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** గురువారం స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్‌లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమములో యువ నాయకులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పాల్గొన్నారు. అనంతరం 2వ డివిజన్ కోర్పొరేటర్ పారింకాయల విజయ్ డివిజన్ నందు పలు అభివృద్ధి కార్యక్రమములకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు మాడపటి విజయలక్ష్మి, శీలం భారతి, పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిద డివిజన్ల కన్వీనర్లు, గృహ సారథులు, వైస్సార్ సిపి పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# రైతుల నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




నందిగామ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలో వక్తలు దేశానికి వెన్నెముక అయినా రైతాంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడ్డి విరుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీపీ ప్రసాద్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఐ జిల్లా కార్యదర్శి ధోనిపూడి శంకర్ లు విమర్శించారు.ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రథమ మహాసభలు గురువారం నందిగామ చంద్ర రాజేశ్వరరావు భవన్ లో నిర్వహించారు.మహాసభ సందర్భంగా పాత బస్టాండ్ చౌదరి హోటల్ దగ్గర నుండి గాంధీ సెంటర్ మెయిన్ బజార్ విజయ టాకీస్ ఎన్టీఆర్ రోడ్డు మీదుగా రైతుపేట చంద్ర రాజేశ్వరరావు భవన్ వరకు రైతు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దివంగత రైతు నాయకులు సూర్యదేవర నాగేశ్వరరావు విగ్రహానికి పూలమాలలు వేశారు. మహాసభ ప్రారంభంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పతాకాన్ని రైతు సంఘం సీనియర్ నాయకులు మునగచెర్ల గ్రామ సర్పంచ్ పొంగులూరి నర్సింహయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన మహాసభకు సీనియర్ నాయకులు వీరులపాడు గ్రామ మాజీ సర్పంచ్ వట్టి కొండ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన మహాసభలో వక్తలు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక ప్రాణ కోటికి తిండిగింజలను పండించే రైతు ప్రయోజనాలను కాపాడడంలో ఎప్పుడూ రైతన్నకు అండగా ఉంచే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలు నందిగామలో నిర్వహించడం అభినందనీయమన్నారు.తీవ్ర వర్షాభారం, నీటి ఎద్దడి కారణంగా జిల్లా వ్యాపితంగా 14 మండలాల్లో కరువు విలయ తాండవం చేస్తుందనీ,ప్రభుత్వం కేవలం గంపలగూడెం, తిరువూరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుతున్నదనీ. స్పందించవలసిన స్థానిక ప్రజాప్రతినిధులు నిమ్మకు నిరెత్తినట్లు మొద్దు నిద్ర నటిస్తున్న పరిస్థితి ఏర్పడిందని యన్.టి.ఆర్. జిల్లాను కరువ జీల్లా గా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంఆధ్వర్యంలో పలు గ్రామాలలో పంటను పరిశీలన చేసి వాస్తవ పరిస్థితులను జిల్లా కలెక్టర్, జిల్లాలోని ఇతర అధికారుల దృష్టికి తీసుకువెళ్ళడమే గాక, మిచౌంగ్ తుఫాన్ వలన నష్ట పోయిన రైతులకు పరిహారం చెల్లించాలని తుపాను సహాయక చర్యలు చేపట్టాలని తడిసిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అనేక పోరాటాలు చేసినది. ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, ఏఐయస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుటూరి అరుణ్ కుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుద్ధి రమేష్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పి జమలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, మేకల డేవిడ్, సీనియర్ నాయకులు వల్లం కొండ బ్రహ్మం, పొన్నం నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ మండల కార్యదర్శి మన్నే హనుమనురావు, పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య, రైతుసంఘం నాయకులు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ సలహాదారులుగా వట్టి కొండ చంద్రమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చుండూరు వెంకట సుబ్బారావు, అధ్యక్షులుగా మల్నీడి ఎలమందరావు, గౌరవాధ్యక్షులుగా తూము కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా, ఉన్నం సాంబశివరావు, పోల్నీడి నాగభూషణం, పద్మాల వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగా పత్రి హరికృష్ణ, నృసింహాద్రి వనమాలి, పేర్నా వెంకటరమణ కోశాధికారిగా మేకల డేవిడ్ లతోపాటుగా 17 మందితో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.

# ఏపీ భూ యాజమాన్య హక్కుల చట్టం తక్షణమే రీకాల్ చేయాలి




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం జిల్లా కోర్టు ఎదుట మహిళా లాయర్లు ప్రజా వ్యతిరేక కొత్త చట్టము తక్షణమే రద్దు చేయాలనీ చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలియజేసిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు. రాష్ట్రంలోని వివిధ కోర్టులలోని న్యాయవాదుల డిమాండ్లలో భాగంగా రెండవ రోజు మచిలీపట్నం జిల్లా కోర్టు ఎదుట మహిళ న్యాయవాదులు రిలే నిరాహార దీక్ష లో బార్ అసోసియేషన్ సభ్యులు నినాదాలు చేస్తూ నూతన చట్టం ఏకపక్షంగా రాత్రికి రాత్రి తీసుకురావడంతో దీన్ని చీకటి చట్టంగా కొల్లు రవీంద్ర అభివర్ణించారు. సివిల్ కోర్టు యొక్క పరిధిని తగ్గిస్తూ ప్రజల భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే హక్కు ప్రభుత్వం చే నియమించిన అధికారికి అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించాలంటే ప్రజలు హైకోర్టుకు వెళ్లాలనే నిబంధన ఆ చట్టంలో పెట్టడం వల్ల న్యాయం ప్రజలకు అందుబాటులో లేకుండా పోతుందని రవీంద్ర పేర్కొన్నారు. ఇప్పటికే 41ఎ నోటీసు ద్వారా క్రిమినల్ కేసులలో వృత్తిని కోల్పోయిన న్యాయవాదులు నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీ టైటిలింగ్ యాక్ట్ జీ.వో.512/23 వలన సివిల్ కోర్టు పరిధి కూడా పూర్తిగా తగ్గిపోతుందని తెలియజేశారు. తద్వారా న్యాయ వ్యవస్థ యొక్క పవిత్రతను కోల్పోతామని )న్యాయ వ్యవస్థను దెబ్బతీసే విధంగా వైసిపి ప్రభుత్వం ఈ విధమైన చీకటి చట్టాలు తీసుకురావడం అన్యాయమని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వాయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో సరైన వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను వెంటనే తనిఖీ చేసి అక్కడి వసతులు పూర్తి స్థాయిలో సమకూరేలా మూడు రోజుల్లో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ పెద్దిరోజా, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ–పోలింగ్ కేంద్రాల పరిశీలన, ధాన్యం సేకరణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంకా కొన్ని పోలింగ్ కేంద్రాల్లో సరైన వసతులు లేనట్లు తెలుస్తోందని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే అన్ని పోలింగ్ కేంద్రాలను తనిఖీలు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, విద్యుత్, ఫర్నిచర్ తాగునీరు, మరుగుదొడ్లు తదితర కనీస సౌకర్యాలు ఉన్నాయా లేదా గమనించాలన్నారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనే గుర్తించి పోలింగ్ కేంద్రాల వారిగా జాబితా తయారుచేసి సంబంధిత అధికారులు అయినా జిల్లా పంచాయతీ అధికారి, విద్యుత్ అధికారి, పంచాయతీరాజ్ ఇంజనీర్లకు పంపించాలన్నారు.



సంబంధిత అధికారులు కూడా ఆ జాబితా ప్రకారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వెంటనే అంచనాలు సిద్ధం చేసి మరమ్మతు పనులు మొదలు పెట్టాలన్నారు. మూడు రోజుల్లోగా ఈ ప్రక్రియనంతా పూర్తి చేయాలన్నారు. గతంలో నిర్మాణంలో ఉన్న భవనాలను పోలింగ్ కేంద్రాల కోసం ప్రతిపాదించి ఉంటే వాటి నిర్మాణం ప్రస్తుతం పూర్తయినదా లేదా గమనించి ధ్రువీకరించాలన్నారు. ఈసీఐ నిబంధన ప్రకారం ఎట్టి పరిస్థితిలోనూ పోలింగ్ కేంద్రాలు మొదటి అంతస్తులో ఉండరాదని కిందనే ఉండాలని స్పష్టం చేశారు. సాధ్యమైనంత వరకు పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ విద్యా సంస్థలు లేదా భవనాలలో ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం సేకరణలో ఎటువంటి ఆరోపణలకు ఆస్కారం లేకుండా రైతుల నుండి ధాన్యం సేకరించాలన్నారు. రైతులు సంతోషంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంకా 707 ట్రక్ షీట్లకు సంబంధించి రసీదులు పెండింగ్లో ఉన్నాయని, 150 మిల్లులకు సంబంధించి మార్పులు పెండింగ్లో ఉన్నాయని వాటన్నిటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. రైతులు రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి వారి ధాన్యం వివరాలు సేకరించుకున్నాక ఎవరు కూడా మిల్లర్లను సంప్రదించాల్సిన అవసరం లేదన్నారు.

# పిల్లలు అంతర్జాతీయ వేదికపై తమ సత్తా చాటనున్నారు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు అంతర్జాతీయ వేదికపై తమ సత్తా చూపించే సువర్ణ అవకాశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కల్పించారని మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. వరుసగా రెండో ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్లు ఉచిత పంపిణీ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు పెడన పట్టణంలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాఠశాల విద్యల్లో పెను మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. నాడు - నేడు ద్వారా శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల స్థానంలో కొత్త వాటిని నిర్మించి, క్లాస్ రూములను అందంగా ముస్తాబు చేసి, పాఠశాలల్లో సకల సదుపాయాలు సమకూర్చి కార్పొరేట్ బడులను తలదన్నేలాగా ప్రభుత్వ పాఠశాలను అత్యాధునికంగా మలచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దే అని మంత్రి కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు మరియు బోధన సిబ్బందితో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధిస్తూ వారిని అంతర్జాతీయ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధపరుస్తున్న ఘనత కేవలం జగన్ కే చెందుతుందన్నారు. పెడన నియోజకవర్గం లోని మొత్తం 56 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న 1,787 మంది విద్యార్థులకు 5 కోట్ల 71 లక్షల 84 వేల రూపాయల విలువైన ట్యాబులు ఉచితంగా అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండలాల వారీగా వరుసగా రెండో ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అందించనున్న బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్లు వివరాలు వెల్లడించారు. పెడన గ్రామీణ మండలం మరియు పట్టణానికి చెందిన 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 475 మంది, గూడూరు మండలంలోని 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 393 మంది,



బంటుమిల్లి మండలంలోని 15 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు చెందిన 407 మంది కృత్తివెన్ను మండలం 17 పాఠశాలకు చెందిన 512 మందికి వెరసి మొత్తం 1,787 మందికి ఒక్కొక్కరికి 32 వేల రూపాయలు విలువైన బై జ్యూస్ కంటెంట్ తో కూడిన ట్యాబులు ఉచితంగా అందించడం జరిగిందని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ స్థానిక బట్ట జ్ఞానకోటయ్య ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగకుమారి ప్రసాద్, ఎంపీపీ శ్రీపతి రాజులపాటి వాణి అచ్యుతరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గరి కపాటి చారుమతి రామానాయుడు, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు అయుబ్ ఖాన్, వైస్ చైర్మనలు మహమ్మద్ ఖాజా, బైలపాటి జ్యోతి, పెడన మండల పార్టీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు, నియోజకవర్గ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి బళ్ల గంగయ్య, సచివాలయం కన్వీనర్ మతిన్ ఖాన్ కౌన్సిలర్లు మెట్ల గోపి, బాబులాల్, శిరివెళ్ల జయేష్, రాహేతున్నిసా, పెడన మండలం పార్టీ కార్యదర్శి పామర్తి సాంబశివరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు దావు బైరవలింగం, పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు కోడూరు శ్రీనివాసరావు, ముత్యాల మురళి, తమ్మ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## అడుగు ఊడిపోయిన బక్కెట్ గాళ్లా జగన్‌ని ఓడించేది

### ఎమ్మెల్యే కొడాలి నాని

### యువగళం విజయోత్సవం సభపై ఎమ్మెల్యే కొడాలి నాని హాట్ కామెంట్స్



**గుడివాడ, మేజర్ న్యూస్:** అడుగు ఊడిపోయిన బక్కెట్గాళ్లా జగన్, వైసీపీని ఓడించేదని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని ఘాటుగా వ్యాఖ్యానించారు. యువగళం విజయోత్సవ సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ చేసిన వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నలపై ఎమ్మెల్యే స్పందించారు. 12ఏళ్ల క్రితమే జగన్ యుద్ధభేరి మొదలెట్టి సోనియాను కూకటివేళ్లతో పెకలించారన్నారు. అదేవిధంగా చంద్రబాబును భూస్థాపితం చేసి, పవన్ కళ్యాణ్ ని 2చోట్ల చిత్తుచిత్తుగా ఓడించి, లోకేష్ కి మంగళగిరిలో రాజకీయ సమాధికట్టారన్నారు. ఎమ్మెల్యేలకు ట్రాన్స్ఫర్లు ఉంటాయా అంటూ విచిత్రంగా మాట్లాడుతున్న చంద్రబాబు చంద్రగిరి నుంచి కుప్పంకు ఎందుకు పారిపోయి(ట్రాన్స్ఫర్ అయి) వచ్చాడన్నారు.

## యువగళం సభ సక్సెస్‌తో కొడాలి నానికి మతి భ్రమించింది

### ఎమ్మెల్యే కొడాలి నాని వ్యాఖ్యలను తిప్పికొట్టిన టీడీపీ, జనసేన నాయకులు



**గుడివాడ, మేజర్ న్యూస్:** యువగళం - నవశకం సభ విజయం తో వైసీపీ ఎమ్మెల్యేల్లో ఆందోళన, తాడేపల్లిలో భయం బయట పడిం దని టీడీపీ ఇంఛార్జి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్, లోకేష్ పై ఎమ్మెల్యే కొడాలి నాని చేసిన వాక్యాలను ఖండిస్తూ టీడీపీ, జనసేన నాయకులు గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. సీటు ఉందో లేదో తెలియని స్థితిలో కొడాలి నాని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ మతిభ్రమించి మాట్లాడుతున్నారని వెనిగండ్ల పేర్కొన్నారు. నియోజక వర్గంలో రైతులు కష్టాలు పట్టవు, రోడ్ల దుస్థితి పట్టించుకోని వ్యక్తి రాష్ట్ర రాజకీయాలు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. జనసేన ఇంఛార్జి బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ భోగాపురం సభను చూసి కొడాలి నానికి భయం పట్టుకుందన్నారు. పవన్ కళ్యాణ్ చెప్పినట్లు గుడివాడలోనూ వైసీపీ వ్యతిరేఖ ఓటును చీలనివ్వకుండా టీడీపి జనసేన కూటమిని గెలిపించుకుంటామన్నారు. 2024 ఎన్నికల తరువాత జగన్ రెడ్డితో పాటు జైలుకు వెళ్ళేందుకు కొడాలి నాని సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

## స్మృతివనం నిర్మాణం త్వరగా పూర్తి చేయండి

### నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** బందర్ రోడ్ స్వరాజ్ మైదానంలో నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతులను భావితరాలకు అందించేలా నిర్మాణం అవుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడకూడదని గురువారం కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అంబేద్కర్ స్మృతి వనం పుట్పాత్ పనులు పరిశీలించి ప్రాజెక్ట్ మేనేజర్లకు ఆదేశాలిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను చూపించే మ్యూజియం, అంబేద్కర్ బాల్యం నుండి రాజ్యాంగం రాసేంతవరకు అంటే అంబేద్కర్ బాల్యం, విద్య, ఉద్యోగం, రాజకీయ జీవితం, పోరాటం రాజ్యాంగ నిర్మాణంలోని ఘట్టాలకు సంబంధించిన ఛాయ చిత్రాలను వస్తువులను ప్రదర్శించేందుకు మ్యూజియం ను ఏర్పాటు ద్వారా అంబేద్కర్ పడ్డ కష్టాలు, ఆయన చేసిన సేవలు భావితరాలకు ఎంతగానో స్ఫూర్తిదాయకమని ఆ నిర్మాణ పనుల్లో ఎటువంటి లోపం లేకుండా జరగాలని, ప్రపంచవ్యాప్తంగా సందర్శకులు సందర్శించే 125 అడుగుల కాంస్య విగ్రహం ఉన్న స్మృతి వనం అత్యంత సుందరంగా, అంబేద్కర్ జీవిత చరిత్రను చూపించే విధంగా నిర్మాణ పనుల జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు. ప్రాజెక్ట్ మేనేజర్ జావీద్ తో నిర్మాణ పనుల పురోగతిని తెలుసుకుంటూ త్వరగా పూర్తి చేయాలని ఆదేశం ఇచ్చారు.



## అన్నిరంగాల్లో రాణిస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

### ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించిన డీవైఈఓ



**గుడివాడ, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడం శుభ పరిణామమని డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి పద్మారాణి పేర్కొన్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన కళోత్సవంలో ఏకపాత్రలో పాఠశాలకు చెందిన వాగ్దేవి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లా సైన్స్ ఎగ్జిబిషన్ మరియు పెయింటింగ్ లో వసంత సాయి, భార్గవ్ రామ్ ప్రథమ, ద్వితీయ స్థానాల్లో, కౌశలం పోటీల్లో షేక్ బాజీ, సుదర్శన తేజ, మణికంఠ, మొదటి, రెండు బహుమతులు సాధించారు. వీటికి గైడులుగా సత్యనారాయణ, దస్తగిరి, పద్మకుమారి వ్యవహరించారు. వీరిని అభినందిస్తూ గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డీవైఈఓ పాల్గొని ప్రభుత్వ పాఠశాలల్లోనూ లెక్కలేనంత మంది మట్టిలో మాణిక్యాలు ఉన్నారన్నారు. హెచ్ఎం లక్ష్మీశవంతి, ఉపాధ్యాయ సిబ్బంది డీవైఈఓ చేత వీరికి బహుమతులు అందజేశారు.



## బైజూస్ ట్యాబ్‌లతో పేదల పిల్లలకు డిజిటల్ విద్య

### ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో కెరీర్ పరంగా ఉన్నత అవకాశాలు పొందాలంటే అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య అవసరమని భావించి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లను ఉచితంగా అందిస్తూ పేదల పిల్లలకు కూడా డిజిటల్ విద్యను చేరువచేస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. గురువారం పటమటలోని జీడీఈటీ మునిసిపల్ ఉన్నతపాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు హాజరై తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, డీఈవో సీవీ రేణుక, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి విద్యార్థులకు ట్యాబ్‌లు అందించారు. కలెక్టర్ ఢిల్లీరావు విద్యార్థులతో ముచ్చటించి బైజూస్ ప్రీలోడెడ్ కంటెంట్ ట్యాబ్‌లపై వారికున్న అవగాహన స్థాయిని పరీక్షించారు. మెమరీ కార్డు, జీబీ, ర్యామ్ వంటి అంశాల గురించి అడిగారు. అనంతరం కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు 1,064బీ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 12,054 మొత్తం దాదాపు రూ. 23 కోట్లు విలువైన 13,118 ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రూ. 15,500 విలువగల బైజూస్ కంటెంట్‌తో పాటు దాదాపు రూ. 17,500 మార్కెట్ విలువగల ట్యాబ్‌లను అందించడం జరుగుతోందని.. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విన్న తర్వాత బైజూస్ వీడియో పాఠాలు వింటే కాన్సెప్టులపై మంచి పట్టు ఏర్పడుతుందన్నారు. లెర్న్-ప్రాక్టీస్-రివైజ్‌కు వీలుకల్పించే 3డీ విజువల్ పాఠాల ద్వారా నేర్చుకున్న అంశాలు ఎప్పటికీ గుర్తుంటాయన్నారు. భవిష్యత్తులో కెరీర్ పరంగా మంచి అవకాశాలను అందుకోవాలంటే బాగా చదవాలని.. అందుకు ఈ ట్యాబ్‌లు ఉపయోగపడతాయన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో విద్యార్థులకు ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న విద్యను అందించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం బైజూస్ కంటెంట్ ట్యాబ్‌లను అందిస్తోందన్నారు. తమ పిల్లలు ట్యాబ్‌లను దుర్వినియోగం చేయకుండా తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల్లో స్థానిక శాసనసభ్యులు.. విద్యా శాఖ అధికారులతో కలిసి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు.

### విద్యకు అత్యంత ప్రాధాన్యమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి

### తూర్పునియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్

తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్ మాట్లాడుతూ విద్యతోనే పేదరికం అంతమవుతుందని గుర్తించి.. ముఖ్యమంత్రి విద్యా రంగంలో అనేక పథకాలు, కార్యక్రమాలు అమలుచేస్తున్నారని తెలిపారు. మనబడి నాడు-నేడు ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించారని.. జగనన్న గోరుముద్ద ద్వారా పోషకాలతో కూడిన ఆహారాన్ని ప్రత్యేక మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్నారన్నారు. జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన, జగనన్న విదేశీ విద్యా దీవెన ఇలా ఎన్నో పథకాలను కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తూ అమలుచేస్తోందన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, స్థానిక కార్పొరేటర్ సాంబశివరావు, ఎంఈవో విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

## రూ.కోటి 40 లక్షల నిధులతో డా. వైఎస్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరులో సుమారు రూ.కోటి 40 లక్షల నిధులతో నిర్మించిన డా. వైఎస్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రిని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, స్థానిక శాసనసభ్యులు కొలుసు పార్థసారథి ప్రారంభించారు.

## మేజర్ డ్రైనేజీ పనులు ఎమ్మెల్సీ అరుణ్ పరిశీలన





**నందిగామ, డిసెంబర్ 21, మేజర్ న్యూస్:** ప్రభుత్వాసుపత్రిలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని 6 వ వార్డులో తుది దశకు చేరుకున్న మేజర్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎమ్మెల్సీ పరిశీలించారు. రూ. 60 లక్షల వ్యయంతో చేపట్టిన స్ట్రోమ్ వాటర్ డ్రైనేజ్ పై స్లాబ్ ఏర్పాటు చేసి "వాక్ వే" లా తీర్చిదిద్దిన మున్సిపల్ అధికారులు, స్థానిక కౌన్సిలర్ యాకూబ్ అలీ, కాంట్రాక్టర్ దుబాయ్ కరిముల్లా లను ప్రత్యేకంగా అభినందించారు. పట్టణంలో ఏళ్ళ నాటి మురుగునీటి పారుదల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా రూ. 17 కోట్లతో మేజర్ సీసీ డ్రైనేజీలను నిర్మించాం ప్రత్యేకంగా 6 వార్డు అభివృద్ధికి రూ. 2 కోట్ల పైన ఖర్చు చేశాం అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం పట్టణంలో సిసి రోడ్ల పేరుతో అవినీతి, దోపిడీకి పాల్పడితే.. నేడు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో పట్టణంలో మేజర్ సీసీ డ్రైనేజీల నిర్మాణం, పట్టణంలోని ప్రధాన రోడ్ల విస్తీర్ణణ పనులు చేపట్టి అభివృద్ధి చేసి చూపించాం అన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కంచికచర్ల డిసెంబర్ 21 మేజర్ న్యూస్ :** మండలం లోనిగండేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు గండేపల్లి సొసైటీ అధ్యక్షుడు మట్టాశ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. ధాన్యానికిప్రభుత్వం మద్దతు ధరసాధారణ రకము, 100 కిలోలకు 2,183రూ,75 కిలోకు 1,637రూ, 40 కిలోలకు 873రూ, గా ధర నిర్ణయించారు అన్నారు. గ్రేడ్ ఏ రకం, 100 కింటాలు 2,203రూ, 75 కిలోలకు 1652రూ, 40 కిలోలు 881 రూ, ప్రభుత్వం మద్దతుధర కల్పిస్తుందని తెలిపారు. గండేపల్లి, కేసర, పెండ్యాల 1,2, వేములపల్లి గ్రామాల రైతులుధాన్యాన్ని ఈ సొసైటీద్వారా అమ్ముకునే వెసులుబాటు ఉందన్నారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులను ప్రభుత్వం రైతులకు ఉచితంగా అందిస్తుందన్నారు. కల్లంలో ధాన్యాన్ని సంచుల్లో నింపటం, సంచులు కుట్టడం, ఆ సంచులను వాహనంలో లోడ్ చేసే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. రైతులు దళారీల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్ముకోవాలని, సొసైటీ అధ్యక్షుడు, పాలకవర్గ సభ్యులు ఎర్ర గొర్ల ఉగ్ర నరసింహ, బొక్క రవి కుమార్, సంఘ సీఈవో కాసాని అంకమ్మరావు సూచించారు.

## దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాల గుర్తింపులో సీసీ కెమేరాల పాత్ర ఎనలేనిది: డీఎస్పీ



**గుడివాడ, మేజర్ న్యూస్:** దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాల గుర్తింపులో సీసీ కెమేరాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని డీఎస్పీ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆర్టీసీ డిపోవద్ద గుడివాడ 2టౌన్ పోలీసులు, ఆర్టీసీ డిపో యాజమాన్యం సంయుక్తంగా ఏర్పాటు చేసిన సీసీ కెమేరాలను డీఎస్పీ గురువారం ప్రారంభించారు. అత్యంత రద్దీగా ఉండే ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న పోలీస్ అవుట్ పోస్టులో 7 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. ఈ విషయంలో ఆర్టీసీ డిపో యాజమాన్యం, ట్రాఫిక్ పోలీసు వారితో పాటు, గుడివాడ 2టౌన్ సిఐని డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఇకపై ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ మొత్తం కెమేరాల నిఘా పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్, డిపో కంట్రోలర్ లకు ట్రాఫిక్, 2వ పట్టణ పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ సిఐ తులసిదర్, ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాదరావు, అసిస్టెంట్ ఆర్టీసీ మేనేజర్, కంట్రోలర్ కొండలరావు పాల్గొన్నారు.

# వైసీపీలో ఓటమి భయం మొదలైంది



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :**టీడీపీ అధినేత చం ద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యా ణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్, టీడీపీ ఎమ్మెల్యేలు,పొలిట్‌బ్యూ రో సభ్యుడు నం దమూరి బాలకృష్ణలను ఒకే వేదికపై చూసిన తర్వాత వైసీపీలో ఓటమి భయం మొదలైందిని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వర రావు తెలిపారు. గురువారం ఆయన నివాసం వద్ద బోండా ఉమా మాట్లాడుతూ యువగళం - నవశకం విజయవం తం యువగళం నవశకం వేడుకకు 5 లక్షల మందికి పైగాపై జనసం దోహం హాజరై కార్య క్రమం గ్రాం డ్ సక్సె స్ అయింది అని హర్షం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర ముగిం పు కాదు, ఇది ఒక నూతన నవశకం ప్రారంభాన్ని సూచిస్తుందని,సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దలుకొట్టే వరకు సాగే యుద్ధం ఇదని హెచ్చరించారు. తెదేపా అధినేత చం ద్రబాబు నాయుడు చెప్పి నట్లుగా టీడీపీ, జనసేన పొత్తు చారిత్రాత్మకం,ఇప్పు డు ఆంధ్రప్రదశ్‌కు ఇది చాలా అవసరంఅని,ఈ పొత్తు వైసీపీ పతనానికి నాందని తెలిపారు. టీడీపీ %ం% జనసేన పొత్తు రెండు పార్టీల వ్య క్తిగక్తి త ప్రయోజనాల కోసం ఏర్పా టు చేసుకుంది కాదని,ఈ పొత్తు 5 కోట్ల ఆం ధ్రుల భవిష్య త్తు కోసం ఏర్పాటు చేసుకుందని తెలిపారు. ఈరోజు టిడిపి జనసేన ల పొత్తు చారిత్రాత్మక అవసరం అని, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్న రోజే వైసీపీకి ఓటమి ఖాయమైంది ఆం ధ్రప్రదేశ్ అభివృ ద్ధి కోసం ప్రజలు 160 స్థానాలు, 24ఎంపీ స్థానాల్లో టీడీపీ-జనసేన అభ్య ర్థులు విజయం. సాధించబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి అక్రమాలకు, అవినీతికి వ్య తిరేకం గా, రాష్ట్రవ్యాప్తం గా ప్రజలందరూ ముం దుకు వస్తే,ఈ వైకాపై పా అరాచక ప్రభుత్వం మూడు నెలల్లో కూలిపోతుందని తెలిపారు చంద్రబాబు నాయుడు విజనరీ, జగన్ రెడ్డి ప్రిజనరీ. ఇది జగన్ రెడ్డి అహంకారానికి, ఆం ధ్ర ప్రజల ఆత్మ గౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధం అని, జగన్ రెడ్డి విద్య , వైద్యం, రహదారులతో సహా అన్ని రంగాలను నాశనం చేసి,రాజధాని లేని రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్‌ను మార్చా రని,ఈరోజు చదువుకున్న పిల్లలు కూడా మన రాష్ట్ర రాజధాని అంటే ఏమిటో చెప్పలేని పరిస్థితుల్లో ఈ జగన్మోహన్ రెడ్డి పడేసారని ఆవేదన వెలిగించారు. రాష్ట్ర ప్రజలకు ఉపాధి, మెరుగైనగై వైద్యం, మెరుగైనగై మౌలిక సదుపాయాలు కల్పిం చే బాధ్య తను టీడీపీ, జనసేన తీసుకుంటాయి అని ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ ముక్తకంఠంతో బై బై జగన్ అంటున్నారని ఎద్దేవా చేశారని అన్నారు. టీడీపీ అధినేత చం ద్రబాబు నాయుడు చెప్పి నట్లుగా టీడీపీ, జనసేన ఉమ్మడి ఎన్ని కల మేనిఫెస్టోను త్వ రలో తయారుచేస్తారని , పవన్ కళ్యా ణ్ మరియు ఇతర టీడీపీ నేతల సమక్షం లో అమరావతి, తిరుపతిలో జరిగే రెం డు సమావేశాల్లో ఏదో ఒకదానిలో ప్రకటిస్తారని తెలిపారువచ్చే ఎన్నికల్లో ఓటమిని ముం దే ఊహిం చిన తాడేపల్లి ప్యా లెస్ జగన్ రెడ్డి ఎమ్మెల్యేలను బదిలీ చేసే పనిలో పడ్డాడని ,ఓటమి భయం తోనే ఎమ్మెల్యే లను బదిలీ చేసి, కొత్త ముఖాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేయాలని ప్రయత్ని స్తున్నా డని,2024లో ఆం ధ్రప్రదేశ్‌లో మార్పు అత్య వసరం,ఆ మార్పు తీసుకురావడానికి టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పా టు అవుతుందని బొండా ఉమ పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువ గళం ముగింపు బహిరంగ సభను భారీ స్థాయిలో విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ క్యాడర్ కు, సెంట్రల్ నియోజకవర్గంలోని భారీ సంఖ్యలో తరలివచ్చిన తెలుగుదేశం,జనసేన పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఘంటా కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ గా పనిచేస్తూ పట్టుదలతో ఎస్సైగా ఎంపికైన లక్ష్మీ నరసింహపురం గ్రామనికి చెందిన తమ్మినేని అనిల్



**నందివాడ, మేజర్ న్యూస్:** కానిస్టేబుల్ గా పనిచేస్తూ కార్యదీక్ష పట్టుదల ఉంటే అనుకున్నది ఏదైనా సాదించవచ్చని నిరూపించిన నందివాడ మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామనికి చెందిన తమ్మినేని అనిల్ ప్రస్తుతం విజయవాడ సిటీ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న తమ్మినేని అనిల్ ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఎస్సై పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణత సాదించి ఎస్సైగా ఎంపికైయ్యారు. 2016 లో కానిస్టేబుల్ గా ఎంపికయ్యాడు. శిక్షణ అనంతరం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి విధులు నిర్వహించారు. కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూనే ఎస్సై ఉద్యోగం సాధించాలనే లక్ష్యాన్ని మరువకుండా విజయవాడ సిటీలో విధులు నిర్వహి స్తున్న సమయంలో ప్రభుత్వం ఎస్సై పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఈసారి ఎలాగైనా ఎస్సై ఉద్యోగం సాధించాలనే పట్టుదల, దృఢసం కల్పంతో పరీక్షలు వ్రాయగా బుధవారం విడుదలైన పరీక్షా ఫలితాల్లో ఎస్సైగా ఎంపికైయ్యారు. లక్ష్మీ నరసింహపురం గ్రామంలో గత తొమ్మిది సంవత్సరాల నుండి గవర్నమెంట్ స్కూల్లో చదువుకున్న విద్యార్థులు ఎక్కువమంది గవర్న మెంట్ ఉద్యోగాలు పొందుతున్నారని అనిల్ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అనిల్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## కరాటే పోటీల్లో కేకేఆర్ విద్యార్థుల ప్రతిభ




**గుడివాడ, మేజర్ న్యూస్:** కరాటే పోటీల్లో డాక్టర్ కేకేఆర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు, వెండి పతకాలు సాధించినట్టు వివిధ విభాగాల ప్రిన్సిపాళ్లు సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, జెబ్రీనా తెలిపారు. అమరావతిలో ఈనెల 17న ఇంటర్ నేషనల్ కరాటే పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాటశాలకు చెందిన విద్యార్థులు జస్వంత్, భువనేశ్వర్, అక్షయకుమర్, వేదశ్రీకుమార్ అత్యధిక ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు పొందారన్నారు. త్రిదార్ద్ ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతాకం సాధించినట్టు ప్రిన్సిపాల్ సత్యారామ్ వివరించారు. ఈ సందర్భంగా కోచ్ వెంకటేశ్వరరావు, విద్యార్థులను పాటశాల యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## విద్యావ్యవస్థకు వన్నె తెచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి



**వత్సవాయి డిసెంబర్ 21మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కలిగిన ట్యాబ్స్‌ను ప్రభుత్వ విప్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి విద్యను ఒక యజ్ఞం లాగా తీసుకొని రాష్టాన్ని విద్యాంధ్ర ప్రదేశ్ గా మార్చిన ఘనత ఆయనకే చెందిందన్నారు. గత తెలుగుదేశం పాలనలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే పరిస్థితి నెలకొందన్నారు. నేడు విద్యార్థుల కోసం 620 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉచితంగా ట్యాబులు అందివ్వడం జరిగింది అని అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులు నడుమ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి యేశపోగు దేవమణి శ్రీనివా సరావు, ఎంపిపి కొలుసు రమాదేవి తిరుపతిరావు, సర్పంచ్ భూక్య సీతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకరరావు, గాదెల రామారావు, ఏఎంసి మెంబర్ పండగ శ్రీను, ఎంఈఓ నాగరాజు సొసైటీ అధ్యక్షులు రంగిశెట్టి ముక్తేశ్వరరావు,నాయకులు భూక్య రాజా నాయక్,రాయల శ్రీను స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అధికారులు, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**వత్సవాయి డిసెంబర్ 21 మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో చిన మోదుగువల్లి, గ్రామం లో బుధవారం మండల ప్రాథమికోన్నత పాఠ శాలలో అత్యంత వైభవంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైమల్లేశ్వరరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ప్రతి ఒక్క విద్యార్థి పాటించాలని, ఇతరుల పట్ల ప్రేమ, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఆయన సూచించారు. అనంతరం ఉపాధ్యాయు రాలు మార్కపుడి జయశ్రీ మాట్లాడుతూ అన్ని మతాల సంస్కృతులు, సాంప్రదాయాలతో ఈ సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కన్నెవీడు ఎంపీఈఎస్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఎంపీఈఎస్ ప్రధానోపాధ్యాయులు ఎన్ ఆడమ్స్ ఎస్టియు నాయకులు జె రవి, విద్యార్థులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ యాదాల మమత,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.